# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 19-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:330 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## మీరు నీతులు చెప్పడమా?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్ముడి పేరు అడ్డుపెట్టుకుని దశాబ్దాలుగా దేశాన్ని దోచుకున్న కాంగ్రెస్ నేతలు నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు.


## మేము అందిస్తున్న పథకాలే
# మా విజయానికి కారణం

- కేసీఆర్ తో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయన్న ముఖ్యమంత్రి
- కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ
- 2029 ఎన్నికల్లోనూ ఇవే పునరావృతమవుతాయని వ్యాఖ్య
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించింది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు.కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు.



## కాలుష్యంపై ఢిల్లీ
# ఉక్కుపాదం

- నేటి నుంచి కొత్త నిబంధనలు
- ఢిల్లీలోకి బీఎస్-6 ఇంజన్ లేని వాహనాల ప్రవేశంపై నిషేధం
- పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ నిలిపివేత
- పొరుగు నగరాల నుంచి వచ్చే 12 లక్షల వాహనాలపై ప్రభావం

**న్యూఢీల్లీ,డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) స్టేజ్-4 ఆంక్షల్లో భాగంగా బీఎస్-6 ప్రమాణాలు లేని ఇంజిన్ వాహనాలు గురువారం నుంచి ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది.



## ప్రధాని మోదీకి ఒమన్
# అత్యున్నత పురస్కారం

- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం

**డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం.అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు.



## ప్రైవేట్ విద్యాసంస్థలకు నిబంధనల
# సడలింపు

- ఐదేళ్లకు ఒకసారి ఫైర్ ఎన్‌వోసీ సరిపోతుంది
- ఇకపై పదేళ్లకు ఒకసారి స్కూల్స్ రెన్యూవల్
- పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి లోకేశ్

**అమరావతి,డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన కఠిన నిబంధనలను సడలిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా, ఏటా ఫైర్ సేఫ్టీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్న నిబంధనను సవరిస్తూ విద్యాశాఖ జీవో విడుదల చేసింది.

## 171 దేశాల పౌరులకు భారత్
# ఈ-వీసా సౌకర్యం

- దేశంలో పర్యాటక అభివృద్ధికి వేల కోట్లు
- స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ. 2,208 కోట్లు కేటాయింపు
- పర్యాటక ప్రచారం కోసం 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' డిజిటల్ పోర్టల్




భారత్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా 171 దేశాల పౌరులకు 9 ఉప కేటగిరీల కింద ఈ-వీసా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలోని 31 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం రాజ్యసభకు తెలిపారుఒక లిఖితపూర్వక సమాధానంలో ఆయన మాట్లాడుతూ.. పర్యాటక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "స్వదేశ్ దర్శన్ 2.0" పథకం కింద 53 ప్రాజెక్టుల కోసం రూ. 2,208.27 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

## భవిష్యత్తు గెలుపుకు భువనగిరి ఖిల్లా
# పునాది కావాలి

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

- అధికార పార్టీకి ఎదురొడ్డి నిలబడ్డ బీఆర్ఎస్ సైనికులు
- తల్లి పాలిచ్చే బర్రెను వదిలి...తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుంది కాంగ్రెస్ పాలన
- ప్రజాబలంతో పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన అభినందనలు
- గ్రామ సర్పంచుల సన్మాన సభలో
- జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 17(నిజం చెప్తుతాం)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు.



## బంగ్లాదేశ్‌లో భారత వీసా కేంద్రం
# మూసివేత

- ఢాకాలో భద్రతా కారణాలతో భారత వీసా కేంద్రం మూసివేత
- భారత్‌కు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలు, బెదిరింపులు
- బంగ్లాదేశ్ హైకమిషనర్‌కు సమన్లు జారీ చేసిన విదేశాంగ శాఖ

**డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉన్న భారత వీసా దరఖాస్తుల కేంద్రాన్ని భద్రతా కారణాల రీత్యా తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. కొందరు బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసాంఘిక శక్తుల నుంచి వస్తున్న బెదిరింపుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

## నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు
- కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ధర్నా
- సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా హాజరు



**హైదరాబాద్,డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈరోజు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసు విచారణలో భాగంగా ఆమెతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు.2021లో కరోనా మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీతక్క, అప్పటి ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.కరోనా రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించాలని, వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాలని వారు అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏపీలో జనాభా సంక్షోభం

- రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!
- సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు
- జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు



**అమరావతి,డిసెంబర్18,(నిజం చెప్తుతాం)**

ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటుఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు.

# భవిష్యత్తు గెలుపుకు భువనగిరి ఖిల్లా పునాది కావాలి







**మొదటిపేజీ తరువాయి..**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 17(నిజం చెపుతాం)అధికారం కోల్పోయిన చోటనే పూర్వవైభవం పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా,నేడు భువనగిరిలో 56 మంది,ఆలేరులో 74 మంది,మునుగోడులో 15 మంది,తుంగతుర్తిలో 9 మంది,నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ వికృత రాజకీయంపై నిప్పులు...**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం,నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ గారు ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కి పైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

**అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులు- సిగ్గులేని రాజకీయం...**

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ... ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు.

**రేవంత్ రెడ్డి అబద్ధాల పాలన...**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని,కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు.

**జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి...**

వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని,భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బి-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని,అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు.

**కేసీఆర్ హయాంలో అద్భుత ప్రగతి - సాక్ష్యంగా నిలిచిన ప్రాజెక్టులు...**

గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ,ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు. "ఒక్క మెడికల్ కాలేజీ లేని నల్గొండలో నేడు మూడు మెడికల్ కాలేజీలు,నర్సింగ్ కాలేజీలు వచ్చాయి. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని 1800 కోట్లతో ప్రపంచస్థాయి అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిదే. మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిస్ పీడను పోగొట్టి ఇంటింటికీ కృష్ణా,గోదావరి జలాలు అందించాం. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా 73 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర మనది. మిషన్ కాకతీయ,డంప్ యార్డులు, వైకుంఠధామాలు,పల్లె ప్రకృతి వనాలతో మన పల్లెలను జాతీయ స్థాయిలో 30 శాతం అవార్డులు గెలుచుకునేలా తీర్చిదిద్దిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని ఆయన గర్వంగా ప్రకటించారు.

**కాంగ్రెస్ వేధింపులు - సర్పంచుల పోరాట స్ఫూర్తి..**

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ప్రతినిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని,దీనికి భయపడాల్సిన పనిలేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు."కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనియ్యం,పింఛన్లు ఆపుతాం అని బెదిరిస్తున్నారు. ఇవేమీ మీ అత్త సొత్తో,అబ్బ సొత్తో కాదు..అవి ప్రజల హక్కులు. రాజ్యాంగం ప్రకారం సర్పంచ్‌లకు ఉన్న అధికారాల ముందు ఏ ఎమ్మెల్యే ఆటలు సాగవు. నూతనకల్ మండలం లింగంపల్లిలో మన కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను చంపినా,నల్గొండలో యాదగిరిపై అమానవీయంగా దాడి చేసినా మనోళ్లు మొక్కవోని ధైర్యంతో నిలబడ్డారు. అధికార దుర్వినియోగంతో రీకౌంటింగ్ పేరిట మన గెలుపును దొంగిలించిన 150 గ్రామాల్లో కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తాం.మీరు ధైర్యంగా ఉండండి,పార్టీ మీకు అండగా ఉంటుంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి సునీత,గాదరి కిషోర్ కుమార్,చిరుమర్తి లింగయ్య,బూడిద బిక్షమయ్య గౌడ్,పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా స్థాయి ముఖ్య నాయకులు,వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవిడే మహేందర్‌ను సన్మానించిన కేటీఆర్



యాదగిరిగుట్ట,డిసెంబర్18(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామ నూతన సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవిడే మహేందర్ కు గురువారం కేటీఆర్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బహుపేట నూతన సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కవిడే మహేందర్ కు పూలమాలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

## ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 18 (నిజం చెపుతాం) :- అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి మండలం రోజులు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు గురువారం ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరి వెళ్లారు. పోచంపల్లి పట్టణంలోని ముక్తాపూర్ గ్రామంలో ప్రసిద్ధ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్త ఆంజనేయస్వామి దేవస్థానంలో ఇనుముడి కట్టుకొని శబరిమల యాత్రకు వెళ్లారు. గురుస్వామి సిద్ధగోని పాండు, గొల్లనుకొండ సురేందర్ ఆధ్వర్యంలో 20 మంది అయ్యప్ప స్వామి దీక్షాపరులు అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గుండ్ల బాలశంకర్, కొండమడుగు విజయభాస్కర్, కొండమడుగు మధు, కొండమడుగు రాజు, సన్న మల్లేష్ తదితరులు ఉన్నారు..

## పల్లెర్ల గ్రామ ఎంపీటీసీ రేసులో స్వతంత్ర అభ్యర్థి ముద్దసాని వెంకటేష్ గౌడ్

**- ఓటర్ల మదిలో ముద్దసాని వెంకటేష్ సేవలు**



ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 18(నిజం చెపుతాం)పల్లెర్ల గ్రామ ఎంపీటీసీ భారీలో స్వతంత్ర అభ్యర్థి ముద్దసాని వెంకటేష్ రేసులో ఉన్నాడు మాజీ సైనికులు దేశానికి సేవ చేసి గ్రామానికి కూడా తన వంతు సేవ చేయాలనీ ముందడుగు వేస్తున్నారు యువతకు భరోసాగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ఉన్నారు రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో భరిలో ఉన్నారు ఓటర్ల మదిలో ముద్దసాని వెంకటేష్ మంచితనం మానవత్వం బలంగా ఉన్నాయి

## లింగరాజుపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన యెర్ర సోమిరెడ్డిని సన్మానించినసన్మానించిన కేటీఆర్

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 18(నిజం చెపుతాం) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన యెర్ర సోమిరెడ్డిని మాజీ పురపాలక శాఖ మంత్రి శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు యెర్ర సోమిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యెర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుడిద బిక్షయ్య నన్ను సన్మానించడం సంతోషంగా ఉంది వారిని ఆదర్శనంగా తీసుకొని లింగరాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా నాకు ఓట్లు వేసిన లింగరాజుపల్లి గ్రామ ప్రజలకు ఎన్నికల్లో నా గెలుపుకై కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో నూతన వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ

ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 18(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు హైదరాబాదులో నీ ఆర్కే నగర్ లో నివసిస్తున్న ఇంద్రాల రామ నర్సయ్య మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరామర్శించిన పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు యమగాని నరసింహ ఇంద్రాల రేణుక రాములు ఇంద్రాల అంజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల ఆనంద్ యాదవ్ అమరేంద్ర చారి ఇంద్రాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## కొలనుపాకలో ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన సమావేశం ఏర్పాటు

ఆలేరు డిసెంబర్ 18 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది.రాష్ట్రస్థాయిలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి నిర్వహించిన ఈ సమావేశానికి కొలనుపాక రైతు వేదిక నుండి వ్యవసాయ శాఖ అధికారులు,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడం మరియు గత సీజన్లో యూరియా పంపిణీలో ఎదురైన సమస్యలను నివారించడమే లక్ష్యంగా ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ డిసెంబర్ 20వ తేదీ నుంచి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వస్తుందని,అదే తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు.రైతులు,డీలర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,టెక్నికల్ ఏవో సుజాత,ఆలేరు మండలం ఏఈవోలు,ఎరువుల దుకాణాల డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.




## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

**- విద్యార్థులకు అన్ని విధాలుగా తరుణ్ ఫౌండేషన్ అండగా ఉంటుంది**
**- తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 18(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం తరుణ్ 7వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల విద్యార్థుల మొదటి ర్యాంక్ ఉన్న విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నర్సింహా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ తరుణ్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని వాహనాలు డ్రైవింగ్ చేసేసమయం హెల్మెట్ ధరించాలని సూచించారు నిరుపేద విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక సహాయం కూడా అందజేస్తామని అన్నారు అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు విద్యార్థులకు తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సర్పంచ్ మంజుల నర్సింహా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తాసందీప్ వెంకటేష్ శ్రీనివాస్ మహేష్ రమేష్ రాజు వినోద్ లక్ష్మమమ్మ నిర్మల పాఠశాల ఉపాధ్యాయులు నూతన వార్డు సభ్యులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కాటారం లో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి





జయశంకర్ భూపాలపల్లి, కాటారం (నిజం చెపుతాం) డిసెంబర్ 18:భూపాలపల్లి జిల్లా కాటారం, మలహర్ రావు మండలాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.. స్థానికుల వివరాల ప్రకారం గురువారం సాయంత్రం సమయాన ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు వల్లంకుంట నుండి కాటారం వైపు వెళ్తుండగా లారీ వాహనాన్ని కొండంపేట క్రాస్ వద్ద అదిగమించబోయి, అంతలోనే ఎదురుగా వస్తున్నా బొలెరో వాహనం ఢీ కొట్టడంతో తలకి తీవ్ర గాయం అవడంతో అక్కడిక్కడే మంథని గణేష్ (22) మృతి చెందాడు. మధ్యలో కూర్చున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడం తో వరంగల్ ఎమ్ జి ఎమ్ కి తరలించారు. మూడో వ్యక్తి కి చిన్న గాయలతో బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గరీబ్ నవాజ్ సర్కార్ 815వ ఉర్స్ సందర్భంగా డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసం నుంచి ఘిలాఫ్ ముబారక్ రవాణా



జడ్చర్ల డిసెంబర్ 18 (నిజం చెపుతాం) హజ్రత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ అజ్మేరీ (గరీబ్ నవాజ్ సర్కార్) 815వ ఉర్స్ షరీఫ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య మంత్రి, మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నివాసం నుండి గురువారం భక్తిశ్రద్ధలతో ఘిలాఫ్ ముబారక్ను రవాణా చేశారు.ఘిలాఫ్ ముబారక్ రవాణాకు ముందు మహ్మద్ సుల్తాన్ చిష్తీ మర్జాయీ ప్రత్యేక దువా, ఫాతిహా పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శాంతి, ఐక్యత, సుఖసమృద్ధులు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ దానిష్ (మాజీ డిప్యూటీ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, బాదేపల్లి),పీ. మురళి (మాజీ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ),తొలి ముడా డైరక్టర్ లు శ్రీకాంత్,ఇంతియాజ్ అబ్దుల్ ముకీత్, ఖ్వాజా ఇమ్తియాజ్, అజీర్నద్దీన్, అయూబ్, మహ్మూద్, తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గరీబ్ నవాజ్ సర్కార్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో గరీబ్ నవాజ్ సర్కార్ బారగాహ్‌లో ఉర్స్ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ప్రజాభద్రతే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి






**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్..**

మహబూబాబాద్, 18,డిసెంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్) గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ లో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు, సిబ్బందికి రివార్డులు అందచేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతంగా పూర్తి అయిన నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డా. శబరీష్ అందరూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా పోలీసింగ్ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రజా పిటిషన్లు, ఫిర్యాదుల పరిష్కారం, నివారణాత్మక పోలీసింగ్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ అంశాలపై సమీక్షించారు. సైబర్ నేరాలు, (పి ఓ సి ఎస్ ఓ) కేసులు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎస్పీ సూచించారు అలాగే సీసీటీవీ సర్వైలెన్స్, (సీసీటీఎన్) ఎస్ వంటి ఆధునిక సాంకేతికత వినియోగం, మద్యం మత్తులో వాహనాల నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ ఉల్లంఘనలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆటో, టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఆస్తి నేరాలు, మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యం, జూదం, ఆర్థిక మోసాలు, భూవివాదాలు, చట్టసువ్యవస్థ సమస్యలు, రైతులకు సంబంధించిన యూరియా పంపిణీ వంటి అంశాల్లో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారుపోలీస్ సిబ్బంది ప్రవర్తన, క్రమశిక్షణ, బాధ్యతతో పాటు దర్యాప్తు ప్రక్రియలు మరియు కోర్టు మానిటరింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు అనంతరం మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తిచేసినందుకు గాను జిల్లా ఎస్పీ డా. శబరీష్ పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు, భద్రతా చర్యల్లో విశిష్ట సేవలు అందించిన అన్ని స్థాయిల పోలీస్ సిబ్బందికి రివార్డులను మంజూరు చేశారు. టీమ్ వర్క్ వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పల్లె పోరులో విజయం సాధించిన బీసీలకు కృతజ్ఞతలు...జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్




జడ్చర్ల డిసెంబర్ 18, (నిజం చెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు..

బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ బాధ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ భావజాలం గ్రామ గ్రామాన, వాడ వాడలా విస్తరించేలా బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగా మూడు విడతల్లో జరిగిన పల్లెపోరులో ఘన విజయం సాధించటం తో పాటు జనరల్ స్థానాలలో 50 శాతానికి పైబడి విజయం సాధించిన బీసీ సర్పంచులకు,వార్డు మెంబర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం ఇస్తామని ప్రకటించి 17 శాతం ఇచ్చిన ఈరోజు 50 శాతానికి పైబడి గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి 17%తోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వానికి ఒక ఆత్మగౌరవ ఉద్యమంగా, తెలంగాణ ముఖచిత్రాన్ని నిర్ణయించే ఎన్నికలుగా భావించిన బీసీలు అత్యధిక స్థానాలు గెలిచి గుణపాఠం చెప్పారన్నారు.

సర్పంచ్ ఎన్నికల్లో బీసీల గెలుపులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో జరగబోవు ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని పార్టీలు ఎక్కువ సీట్లు ఇవ్వాలని లేనిపక్షంలో సర్పంచ్ ఎన్నికల తరహాలోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలు తమ ప్రతాపాన్ని చూపెట్టి అత్యధిక స్థానాలు గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లి తమ బలాన్ని అన్ని పార్టీలకు చూపెట్టి బీసీల రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు.

కార్యక్రమంలో బీసీ సమాజ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పాలమూరు వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్ పాల్గొన్నారు..

# రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన నూతన గ్రామ సర్పంచ్ జన్నె రవీందర్





వేలేరు డిసెంబర్ 18(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామం సర్పంచ్ జన్నె రవీందర్ నూతన గ్రామ సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ రవీందర్ హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం మంత్రి సర్పంచ్ రవీందర్ కి కాంగ్రెస్ కండువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెప్యాల బుచ్చమ్మ, వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల, చందర్, ఎలబోయిన కొమురయ్య, మద్దిక మల్లయ్య రజాక్ పాషా, రుద్రారపు నరేష్,సురేష్, జె.శ్రీధర్ , కృష్ణారెడ్డి, కె.రాములు, కె. ఎల్లయ్య,కన్నారం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లడం జరిగింది.

# సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్..

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల డిసెంబర్ 18, (నిజం చెపుతాం)ఇరిగేషన్ బిల్లులు ఇచ్చి సర్పంచుల బిల్లులు పెండింగ్ లో పెట్టలేదామీరు బిల్లులు ఇవ్వనందుకు చాలా మంది సర్పంచులు చచ్చిపోలేదా?లిపాడి కౌశిక్ రెడ్డి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్అయన్ని ఆదర్శంగా తీసుకొని ఛస్తామని బెదిరించి మీ వాళ్లు ఓట్లు అడిగారుఛస్తామని బెదిరించి గెలిచిన వారికి నిధులివ్వకుండా చంపుతాన్నారనుకేటీఆర్ విమర్శలపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాష్ట్రంలో సర్పంచులను చంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేననికమీషన్ల కక్కుర్తితో వేల కోట్ల రూపాయల ఇరిగేషన్ బిల్లులను చెల్లించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులను చెల్లించకపోవడంతో అనేక మంది సర్పంచులు గుండెపోటుతో మరణించారని, కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన నిలదీసారు. పంచాయితీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తాను ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చంపుతామని బెదిరిస్తున్నారంటూ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ, సర్పంచులను చంపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేటీఆర్ గుర్తించాలని కోరారు. అయితే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 శాతం సర్పంచ్ స్థానాలను కూడా నేరుగా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేసారు. ఇండిపెండెంట్లు గెలిచిన స్థానాలను కూడా తమ ఖాతాలో వేసుకొని జబ్బలు చరుచుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలను అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేసారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఇచ్చిన తీర్పు విషయంగా మాట్లాడటానికి ఆయన నిరాకరించారు.

# జనసేన పార్టీ మీటింగ్‌కి వెళ్లిన జడ్చర్ల జనసేన నాయకులు



జడ్చర్ల డిసెంబర్ 18, (నిజం చెపుతాం) జడ్చర్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో జనసేన పార్టీ మీటింగ్ సమావేశం కు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల 4 వ వార్డులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం గురించి టీటీడీ బోర్డు సభ్యులు జనసేన పార్టీ నాయకులు మహేందర్ రెడ్డిని కలిసి మాట్లాడటం జరిగింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జడ్చర్ల పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని రాష్ట్ర నాయకులు సూచించడం జరిగింది. ఈ కార్యమాంలో జడ్చర్ల జనసేన నాయకులు అమరవాది ప్రభు, సంజయ్, లక్ష్మీనారాయణ, స్వామి, రాజు, శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్**



రామగుండం డిసెంబర్ 18,( నిజం న్యూస్)నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని లోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు,స్మశాన వాటిక, అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్,గౌతమ్ నగర్ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రామగుండం చౌరస్తా వద్ద నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని సమ్మక్క- సారలమ్మ గద్దెల వద్ద సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని,మున్సిపల్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సింగరేణితో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి కోసం డి పి ఆర్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,డిజైన్ ప్రకారం అభివృద్ధి పనులను నెల రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గౌతమ్ నగర్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగం పెంచాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం చౌరస్తా వద్ద చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,గురు వీర,ఈఈ రామన్ఆర్%ఒ% బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన సర్పంచ్ కి సన్మాన చేసిన ఎంబి బాలకృష్ణ



జడ్చర్ల డిసెంబర్ 18 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలం లోని సీకర్గాని పల్లె గ్రామ సర్పంచ్ గా రాధిక (తిరుపతయ్య) ఎన్నికైన సందర్భంగా గురువారం నాడు వారి స్వ గృహం లో మహిళా నాయకురాలుకేఅంజలమ్మశాలువాతో సన్మానించినారు ఇట్టి కార్యక్ర మంలో పాల్గొన్న వారు వాల్మీకి మేధావులఫోరం రాష్ట్రకన్వీనర్ యంబి బాలకృష్ణ,రాష్ట్రవాల్మీకి నాయకులు తిరుపతయ్య, జిల్లా వాల్మీకి నాయకులు చెన్నయ్య పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులకు ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం

గూడూరు ప్రతినిధి డిసెంబర్ 18 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్ ఉప సర్పంచ్ కందికట్ల ఉపేందర్ ను సన్మానించిన గ్రామ మైనార్టీ సోదరులు కార్యక్రమంలో గ్రామ మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా ఉపాధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా డాక్టర్ యాకూబ్ పాషా దస్తగిరి యాకుబ్ పాషా షేక్ జలీల్ పాషా జమాల్ మియా షేక్ షరీఫ్ స్టూడెంట్ యాకూబ్ పాషా గ్రామ మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# డా.దుర్గం నగేష్‌కు సమతా ఫౌండేషన్ సభ్యుల ఘన సన్మానం

రామగుండం డిసెంబర్ 18, (నిజం న్యూస్) అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్' గౌరవ డాక్టరేట్‌ను పొందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,సమతా ఫౌండేషన్ చైర్మన్ డా.దుర్గం నగేష్‌ను సమతా ఫౌండేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా.. కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా,దుర్గం విశ్వనాథ్,చందనగిరి ప్రమీల మాట్లాడుతూ...సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి డా.నగేష్ నిరంతరం చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. మానసిక వికలాంగులకు మెరుగైన వైద్యం,పేదలకు విద్య,వైద్యం, హక్కుల సాధన రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సమత ఫౌండేషన్ సభ్యులకు గర్వకారణమని పేర్కొన్నారు.సన్మానం స్వీకరించిన డా.దుర్గం నగేష్ మాట్లాడుతూ,ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో సమతా సైనిక దళ్,సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. సామాజిక సేవలను



మరింత విస్తృతంగా కొనసాగిస్తూ పేద, బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గం వెంకట నరసయ్య, రాపెల్లి క్రాంతి కుమార్, జిమ్మిడి అశోక్,చీమల ఆనంద్,దూట రాజు, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్ బెక్కం నిఖిల్,హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# కన్నారం గ్రామ సర్పంచ్‌గా జన్నె రవీందర్ ఎన్నిక

వేలేరు డిసెంబర్ 18(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామంలోని ఎన్నికల మూడో విడుత ఫలితాల భాగంగా కన్నారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జన్నె రవీందర్ తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దప్పు నాగరాజు పై 280 ఓట్ల అధిక్యంపై గెలుపొందారు.ఉపసర్పంచ్ గా చెప్యాల బుచ్చమ్మ ను ఎన్నుకోవడం జరిగింది, పాలకవర్గ సభ్యులుగా గొడుగు వజ్రమ్మ, జక్కుల హేమలత, సింగారపు కవిత, ఆవుల మల్లేష్, సందవేని రజిత, సందవేని మమత, మహమ్మద్ హాజీమియా, డప్పు స్వరూప, రుద్రారపు నవీన్ గా గెలుపు పొందడం జరిగింది, గ్రామ సర్పంచ్ రవీందర్ నాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామస్తులకు అందరికి రుణపడి ఉ




ంటానని అందరి సహకారముతో ముందుకెళ్లి గ్రామ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

### - పోలీస్ అధికారుల సేవలను అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్



రామగుండం డిసెంబర్ 18,( నిజం న్యూస్)క్రమశిక్షణ, అప్రమత్తతతో సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలిగామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,పూర్తిగా శాంతియుత వాతావరణంలో.. ముగిశాయని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం, ప్రోత్సాహం అందించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ భూక్యా రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌ల సారథ్యంలో, అదనపు డీసీపీ (అడ్మిన్)కే.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆధ్వర్యంలో.. అధికారులు మరియు సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ తెలిపారు.

ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో,దూరదృష్టి,సమర్థవంతమైన నాయకత్వం, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగిందని ఆయన చెప్పారు.

ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా..ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ,చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించగలిగామని చెప్పారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం,చెక్‌పోస్టులు, పికెట్స్,పెట్రోలింగ్,ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం,రౌడీ షీటర్లు మరియు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభావవంతంగా.. నిలిచాయని తెలిపారు.

డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు,ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు,చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారని అన్నారు. నామినేషన్ నుండి, ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు.

చలినీ లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బందికి కమిషనర్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

పోలీస్ సేవలు ప్రజలకు అండగా,రక్షణగా నిలుస్తున్నాయనే నమ్మకం ప్రజలలో మరింత బలపడుతోందని పేర్కొన్నారు.ఇదే సేవాభావం,క్రమశిక్షణ, నిబద్ధతతో రాబోయే ఎన్నికలలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను,నేరాల నియంత్రణలోను,ప్రజల భద్రతలోను అందరూ సమన్వయంతో సేవలందించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహబూబాబాద్‌లో రాజకీయ ఉద్రిక్తతలకు కుట్ర

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్,18,డిసెంబర్, క్రైం రిపోర్టర్(నిజం న్యూస్)

మహబూబాబాద్‌లో రాజకీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిన్న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ పార్టీ జెండాలు కట్టి, రాజకీయ వర్గాల మధ్య విభేదాలు పెంచే విధంగా వ్యాఖ్యలను ప్రచారం చేసిన ఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ ఘటన శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశముండటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్




రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించిన ఆయన, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

# లోక్ అదాలత్ ద్వారా.. సామరస్యంతో సమస్యల ముగింపు

### - రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



రామగుండం డిసెంబర్ 18,( నిజం న్యూస్)ఈ నెల 21వ తేదీ, ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా,రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు.

రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు,బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా.. చర్చించుకుని రాజీకి రావచ్చు.

"రాజీయే రాజమార్గం"చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ.. తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా, ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు.

పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.లోక్ అదాలత్ ద్వారా.. వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు..

- ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం.
- లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబడుతుంది.
- ప్రతి కేసులో.. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది.

"ప్రజలు,పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు.

# గార్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ మైనార్టీలకు అవకాశం

గార్ల, డిసెంబర్ 12, నిజం న్యూస్: - గార్ల మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, మాజీ సిపిఎం నాయకులు వారి తాత ఆనాటి వార్డు మెంబర్, అమరజీవి లాల్ ఖాన్ కోడలు, రహీం భార్య అయిన శ్రీమతి ఎండి జరీనా బేగం, కు మున్సిపాలిటీగా ఉన్న గార్ల 1968 సం, తదుపరి మేజర్ గ్రామపంచాయతీ అయినప్పటి నుండి, గార్ల కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రమైన గార్ల మేజర్ గ్రామపంచాయతీకి ఉప సర్పంచ్ గా ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఎంతోమందిని ఒప్పించి మేజర్ గా ఉన్న మైనార్టీలకు అవకాశం కల్పించినందుకు ఏకగ్రీవంగా ఎన్నికైన చేసినందుకుగాను మైనార్టీ వర్గాలు అవకాశం కల్పించినందుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ధన్యవాదాలు తెలియబరుస్తూ ఈరోజు నివాసం వద్ద ఏర్పాటుచేసిన సన్మానోత్సవ సభలో ఉప సర్పంచ్ గా ఎన్నికైన జరీనా బేగం తనవంతుగా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ సేవలు అందిస్తానని, తన వంతు వ్యక్తిగతంగా పార్టీగా కృషి చేస్తానని తనను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న ఎంపిక చేసిన పెద్దలందరికీ హృదయపూర్వక వందనాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భానోత్ పార్వతి హోథిరాం నాయక్, 14వ వార్డు అభ్యర్థి పఠాన్ ఇమ్రాన్, మసీదు కమిటీ ప్రెసిడెంట్ షఫీ, ఉపాధ్యక్షులు రహీం ఖాన్, డాక్టర్ జిలాని, ఖదీర్ బాబా,అహమ్మద్ టైలర్, షెబిరా న్, యాకుబ్ మేస్త్రి, షరీఫ్, అహమ్మద్. యాకుబ్ పాషా, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏటిగడ్డ తండాలోలో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం





### - అదనపు 100 కరెంట్ స్థంబాల ఏర్పాటు ప్రారంభం
### %-% సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్

మహబూబాబాద్, 18,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)పట్టణం 16వ వార్డులోని ఏటిగడ్డ తండా రైతుల పొలాలకు ఎదురవుతున్న లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి అదనపు కరెంట్ స్థంబాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ తెలిపారు మున్నేరు వాగు సమీపంలోని ఏటిగడ్డ తండా రైతులు గత చాలా రోజులుగా పంట పొలాలకు సరైన విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. అదనపు లోడ్ కారణంగా ట్రాన్స్ఫార్మర్లు పదేపదే కాలిపోవడంతో రైతుల వ్యవసాయ పనులు నిలిచిపోయాయని తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు రైతులతో కలిసి పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను %-% డీఈ, ఏఈలను కలిసి వినతులు అందజేశామని అన్నారు. రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకున్న అధికారులు వెంటనే స్పందించి, ఏటిగడ్డ తండా రైతులకు అదనపు కరెంట్ స్థంబాలు మరియు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారని తెలిపారు.గురువారం రోజు రైతుల పొలాల వరకు కొత్తగా కరెంట్ స్థంబాల ఏర్పాటు పనులు చేపట్టడంతో లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు పడిందని అన్నారు. దీనిపై తండా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తండా రైతులు బానోత్ సీజ్జిరామ్ నాయక్, గుగులోత్ వీరన్న నాయక్, గుగులోత్ సుధాకర్, భూక్యా ఖిమ నాయక్, బానోత్ రాంజీ నాయక్, గుగులోత్ దశ్రు నాయక్, బానోత్ లింగ్య నాయక్, బానోత్ మాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత స్థలాల్లో బిల్డింగ్ లు మున్సిపాలిటీ స్థలాల్లో విద్యుత్ టాన్స్ ఫార్మమా

### - శ్రీపాద శ్రీవల్లభ మహాప్రస్థానం సమీపం లో విద్యుత్ టాన్స్ ఫార్మాలపై అధికారులకుఫిర్యాదు



పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 18ఒక సామాన్య వినియో దారుడికి విద్యుత్ కలెక్షన్స్ ఇవ్వలంటే ఎన్నో ఎవిడెన్స్ లు అడుగుతూన్నారు ఎ,పిఇ,పి డి,సి అధికారులు అక్రమ కలెక్షన్స్ ఎలాఇస్తున్నారని స్థానిక శ్రీ పాద శ్రీవల్లభ గుడి సమీపంలో అక్రమ విద్యుత్ ట్రాన్స్ఫర్ లనిర్మాణంపై పిఠాపురం సబ్ స్టేషన్ అధికారులకు గురువారం ప్రజాసంఘాలు నాయకులు ఫిర్యాదు చేసారు ఈసందర్భంగా నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ,, వారి వారి సొంత స్థలంలో ఇంచ్ కూడా మిగల్చకుండా పరిధిమించిన బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టి మున్సిపాలిటీ రోడ్డపై విద్యుత్ ట్రాన్స్ఫర్లకు అధికారులు ఏవిధంగా పర్మెషన ఇస్తున్నారని ప్రస్తవించారు రోడ్డు కు అడ్డంగా నిర్మించిన ఈవిద్యుత్ కలెక్షన్స్ వలన శ్రీ పాద శ్రీవల్లభ మహాప్రస్థానం వచ్చే భక్తులకు చుట్టు పక్కల ప్రజలకూ ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు గతంలో పరిధిమించిన బిల్డింగ్ నిర్మాణాలు బీటలు బారి వాలిపోయిన సందర్భంలో సిపిఐ గాపోరాటం చేసామని అయినా కూడా ఇక్కడ వాతావరణం లో మార్పు జరగలేదని రెసిడెన్షియల్ పద్ధతిలో పర్మేషన్ పొంది కమర్సియల్ గా కార్యాకలాపాజరుగుతున్నాయన్నారు తక్షణమే విద్యుత్ మీటర్లు కొత్త జీవో ప్రకారం తొలగిఃచాలని వారు డిమాండ్ చేశారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలు



బిక్కవోలు డిసెంబర్ 18(నిజం చెపుతాం న్యూస్)బిక్కవోలు మండలం బలభద్రపురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలను ఈ నెల 20 నుంచి 28 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వ్యవస్థాపకులు,ఆధ్యాత్మిక గురువు శ్రీ వివేకానంద పిలుపునందుకొని తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో సనాతన ధర్మ సంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యంగా తరతరాలుగా ఋషి పరంపరగా వస్తున్న ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు వంటి ఆధ్యాత్మిక గ్రంథాలలోని అమూల్యమైన తత్వజ్ఞాన రహస్యాలను గురుదేవులు ఉపదేశించనున్నట్లు సాధకులు తెలిపారు.ఊరూరా ఉపనిషత్ ఉత్సవం'పేరిట ఈ ఏడాది అంతా శ్రీ వివేకానంద భాష్యం రచించిన మాండూక్యోపనిషత్‌కు పల్లకి సేవ, ఊరేగింపులను నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో భక్తులకు తత్వజ్ఞానాన్ని చేరువ చేసినట్లు నిర్వాహకులు వివరించారు.సామాన్యులకు సైతం తత్వజ్ఞానం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన భగవద్గీత 18 అధ్యాయాలకు సరళమైన పద సంపదతో శ్రీ వివేకానంద గురుదేవులు భాష్యాన్ని రచించినట్లు తెలిపారు.ఈ వార్షికోత్సవాలకు దేశవ్యాప్తంగా అనేక వేల మంది భక్తులు హాజరై గురుదేవుల ప్రవచనాలను విని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందనున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

# డిఈఓ నాగేశ్వరరావుతో ప్రవేట్ విద్యాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు జి. వి రావు, అపుస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. సత్తిబాబు సంయుక్త భేటీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 18..నిజం చెపుతాం న్యూస్.. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి పి. నాగేశ్వరరావుని బుధవారం అమలాపురంలో ప్రవేటు విద్యాసంస్థల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు అపుస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. సత్తిబాబుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జి.వి.రావు నాగేశ్వరరావుకి వివరించారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణ ప్రక్రియలో నియమ నిబంధనలను సరళీకృతం చేయవలసిన అవసరం ఉందనిజి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి తనవంతు కృషి చేస్తున్న జి. వి.రావు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని డిఈఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ... టెన్త్ క్లాస్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి పాఠశాల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఉత్తీర్ణత శాతంపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కోరారు

# కబ్జా దారులు పై చర్యలుచేబట్టండి

**- అధికారులకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేత**



పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 18

ఇండ్లకుఇస్తున్నభూములో ప్రభుత్వ కార్యాలయాలు ఎలాకడతారు

పిఠాపురం, దున్నే వాడిదే భూమి అనేది కమ్యూనిస్టు పార్టీ సిద్ధంతం అయితే దోచుకొనేవాడిదే భూమి అనేది కబ్జా దారులు హవా అన్నట్లుగా పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో సాగుతుందని కళ్ళముందు జరిగే కబ్జా లు అధికారులు ఆపలేకపోతున్నారని అదే పేదవారికి ఇవ్వమంటే ప్రభుత్వ కార్యాలయాలు కడతామని ఈ డెవార్ట సమాధానాలు వస్తున్నాయని అధికారులు కబ్జా దారులు పై చర్యలు చేపట్టాలని గురువారం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ,కార్యకర్తలు తాశీల్దార్దర్ వారికి ఫిర్యాదు చేసారు కమీషన్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్ లో మాట్లాడినట్లు గా మీడియాకి వివరించారు ఇంకా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ. గతంలో ప్రభుత్వ భూములు పరిరక్షించి పేద ప్రజలకు ఇండ్లస్థలాలుగా మున్సిపల్ కార్మికుల కాలని ఇవ్వాలని మూడురోజులు నిరోధానికి దీక్ష మూడురోజులు ఆమరణ నిరహార దీక్షలు చేసామని అధికారులు దిగివచ్చి డిమాండ్లకు ఆమోదం తెలిపి దీక్ష విరమణచేసినట్లుగా తెలిపారు ఆ హామీ మరచిపోయి 257 సర్వే నెంబర్ భూమి కాకినాడ రోడ్డులో62సెంట్లుభూమిని ప్రభుత్వ కార్యాలయాలు కడతామని చెప్పడం విడ్డురంగా ఉందని ధ్వజమెత్తారు ఖచ్చితంగా దీక్ష హిమిలు అమలుచేయాలని కబ్జా దారులపొ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో మర్రి సత్తిబాబు,కేత రమణ చెరుకూరి గణపతి మేకల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి-యూటీఎఫ్



కాకినాడ, డిసెంబర్ 18 (నిజం ప్రతినిధి):యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యూటీఎఫ్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు సి హెచ్ సూరిబాబు అధ్యక్షతన ధర్నా జరిగింది..యూటీఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ ధర్నా శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 1 న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ను అనుసరించి 2010 కి ముందు నియామకమైన ఉపాధ్యాయులు అందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనడం ఉపాధ్యాయులందరికీ ఆందోళన కలిగిస్తున్నదని, విద్యాశాఖామంత్రి సుప్రీంకోర్టు తీర్పు పై రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు జరగలేదని, అదేగాక ఇటీవల విద్యాశాఖామంత్రి కేంద్ర విద్యాశాఖామంత్రి ని కలిసిన సందర్భంలోనైనా ఈ అంశాలను ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేయడం జరిగింది..యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి మాట్లాడుతూ ఎస్ ఎస్ సి 100 రోజుల ప్రణాళిక లో రెండవ శనివారం, ఆదివారం, పండుగ సెలవులు మినహాయించాలని డిమాండు చేశారు.. ఈ ప్రణాళికలో సెలవు లేకపోవడంతో విద్యార్థులు చాలా ఆందోళనకు గురి అవుతున్నారని వాళ్ల మానసిక పరిస్థితిని బట్టి 100 రోజుల ప్లాన్ ను మార్పు చేసి సెలవులను మినహాయించాలని డిమాండు చేశారు...యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి వి నగేష్ మాట్లాడుతూ బదిలీలు జరిగి 6 నెలలు గడిచినా గానీ ఇప్పటికీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేదని వెంటనే ప్రభుత్వం అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ ను నియమించి ఆయా ఉపాధ్యాయులను రిలీవ్ చేసి బదిలీలలో వారు కోరుకున్న పాఠశాలల్లో జాయిన్ అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు..ఈ ధర్నా కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి నాగమణి, కోశాధికారి పి వి ఎన్ గణేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు టి సీతారామయ్య, ఆర్ జయప్రకాష్, కె పెద్దిరాజు, జి నాగరాజు, పి వి వి సత్యనారాయణ, డి కనక దుర్గా దేవి, ఏ సీతారామరాజు. టి రామలక్ష్మి, జె సోమరాజు, ఎస్ ఎస్ ఆర్ కె ప్రసాద్, సీ హెచ్ ఆశీర్వాదం, షేక్ తాజుద్దీన్ బాబా, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి రాజబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు వి సోనీ, ఎస్ శ్రీరాములు,కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్లు సీ హెచ్ త్రిమూర్తులు,వి మహేశ్వరరావు, ఎన్ వీరబాబు,జి రాజు,అన్ని మండల పట్టణ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు సుమారు 300 మంది పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక బాట

**- ఇది చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య**

**- మెడికల్ కళాశాలలో పిపిపి రద్దు చేసే వరకు సీపీఐ ఉద్యమం ఆగదు**

**- అప్పులు ప్రజలకా?సంపద కార్పొరేట్ వ్యక్తులకా?**

**- మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కాకినాడలో సీపీఐ ధర్నా.**





కాకినాడ, డిసెంబర్ 18 (నిజం ప్రతినిధి):ఎన్నికల ముందు చంద్రబాబు, లోకేష్ బాబు మెడికల్ కాలేజీ సీట్లు పై అనేక మాటలు చెప్పారని జగన్ మెడికల్ సీట్లు అమ్ముకుంటున్నారని లోకేష్ బాబు ఆరోపించారని నేడు అధికారం లోకి రాగానే మొత్తం మెడికల్ కాలేజీలు ను అమ్మి వేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు గురువారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ కళాశాల ల ప్రవేటు కరణ ను నిరసిస్తూ సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలు మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాలలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ ఆపాలి వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ.500 కోట్ల నిర్వహణావ్యయం ఆదా అవుతుందంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ విధానం దీర్ఘకాలికంగా రాష్ట్రానికి నష్టం కలిగిస్తుంది. సుమారు 60 ఏళ్లపాటు ప్రభుత్వ భూమి,వనరులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లి, వారికి ఆదాయవనరులుగా మారతాయి. వైద్య విద్య పూర్తిగా వ్యాపారపరమవుతుంది. మేనేజ్మెంట్ కోటా ద్వారా ఇచ్చే 25% సీట్లు (375) ఒక్కో సీటుకు దాదాపు రూ.50 నుండి 60 లక్షల వరకు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ అధిక ఫీజు కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు పూర్తిగా దూరమవుతారు. ఈ కార్యక్రమ%శీ% లో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాక రామకృష్ణ , ఏఐటీయూసీ నాయకులు రామయ్య, అనిల్, మధు కాట్ రాజు, కిషోర్ శ్రీను ఆనందరావు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పద్మ అక్క, ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ, జిల్లా సమితి సభ్యులు పీఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా కలియుగనాధుని బ్రహ్మోత్సవాలు

**- మూడవరోజు గరుడ,నాలుగవ రోజు హనుమంత,ఐదవ రోజు అశ్వ వాహనాలపై శ్రీవారి వైభవం**

**- ఘనంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం,తిరుప్పావడ (అన్నకూటోత్సవం)**



బిక్కవోలు డిశంబర్ 18(నిజం చెపుతాం న్యూస్)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తి వైభవంతో, కనుల పండుగగా కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు గరుడ వాహనంపై శ్రీ వెంకటేశ్వర స్వామి,నాలుగో రోజు హనుమంత వాహనంపై శ్రీరామచంద్రమూర్తి,ఐదవ రోజు అశ్వ వాహనంపై శ్రీ కల్కి స్వామి అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చి పరవశింపజేశారు.ఈ వాహన సేవలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా,ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు,అభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగాధనుర్మాస వ్రతం,నాలుగో రోజు చూర్ణోత్సవం,ఐదవ రోజు తిరుప్పావడ(అన్నకూటోత్సవం),శ్రీవారి కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.శ్రీవారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోగా,ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చక స్వాములు,గ్రామస్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వీధి కుక్కల బెడదతో వణికిపోతున్న ప్రజలు

**- పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయం**

**- అధికారులకు ప్రజల విన్నపాలు**

**%-% తక్షణ రక్షణ కోరుతూ ఆవేదన**



బిక్కవోలు, డిసెంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్):బిక్కవోలు, డిసెంబర్ 18 (నిజం చెపుతాం న్యూస్):బిక్కవోలు మండలంలోని బలభద్రపురం గ్రామంలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా కొన్ని వీధి కుక్కలు తమ పిల్లలతో కలిసి గుంపులుగా తిరుగుతూ దారిన పోయే వారిని కరుస్తూ,కరవడానికి యత్నిస్తూ దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లలతో ఉన్న కుక్కలు మరింత దూకుడుగా మారుతున్నాయని,ఒక్కసారిగా అరుస్తూ వెంటాడడం, కరవడానికి దూసుకొచ్చే ఘటనలతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారని చెబుతున్నారు. కుక్కలు తరచూ ప్రజలపై కరుస్తూ దాడులు చేయడం వల్ల రాబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల దారిన పోయే పాదచారులు,ద్విచక్ర వాహనదారులపై వీధి కుక్కలు ఒక్కసారిగా దూసుకొచ్చి కరవడానికి ప్రయత్నించిన సంఘటనలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ప్రజలు రోడ్లపై నడవాలంటే భయపడుతున్నారు. ముఖ్యంగా ఉదయం,సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే పిల్లలు, పనుల కోసం బయటకు వెళ్లే మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలకు చర్మవ్యాధులు,గాయాలు ఉండటంతో అవి కరవడం ద్వారా అంటువ్యాధులు వ్యాపించే ముప్పు ఉందని ప్రజలు చెబుతున్నారు. పిల్లలను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు తప్పనిసరిగా వెంట వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.మరోవైపు రోడ్లపై అడ్డంగా పడుకుని ఉండే కుక్కల వల్ల వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు.ఒక్కసారిగా కుక్కలు అడ్డం రావడంతో అదుపు తప్పి పడిపోతున్న ఘటనలు చోటుచేసుకోవడం వల్ల ఇప్పటికే పలువురు గాయాల పాలయ్యారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈ పరిస్థితులపై గ్రామ ప్రజల ఆవేదన చెందుతున్నారు. వీధి కుక్కల వల్ల కలుగుతున్న భయభ్రాంతుల నుంచి తమకు తక్షణ రక్షణ కల్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు.కుక్కల పట్ల మానవత్వం అవసరమేనని,అదే సమయంలో ప్రజల ప్రాణ భద్రత, ఆరోగ్య భద్రత కూడా అత్యంత ముఖ్యమని స్పష్టం చేస్తున్నారు.వీధి కుక్కల నియంత్రణకు శాస్త్రీయ చర్యలు చేపట్టి, స్టెరిలైజేషన్ కార్యక్రమాలు వేగవంతం చేయాలని, రాబిస్ నివారణకు అవసరమైన వైద్య చర్యలు తీసుకోవాలని,వ్యాధిగ్రస్త కుక్కలకు చికిత్సలు అందించాలని,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గ్రామ ప్రజలు భయం లేకుండా జీవించే పరిస్థితి కల్పించాలని, తక్షణమే సమగ్ర పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగాన్ని హృదయపూర్వకంగా విన్నవించుకుంటున్నారు.

# ఉప్పుసాక పంచాయతీ నూతన సర్పంచ్ వర్స మంగమ్మకు ఘన సన్మానం

**- జిల్లా కేంద్రంలో సర్పంచ్-ఉపసర్పంచ్‌లకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందనలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ బూర్గంపాడు డిసెంబర్ 18 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పుసాక పంచాయతీ నూతన సర్పంచ్ వర్స మంగమ్మను మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తారని, ప్రభుత్వం



తీసుకువస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు

**- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)సకాలములో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయినాయని ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు.పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా,కె.సి.ఆర్ బొమ్మ,స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు.బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని అందుకే బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు.అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని బి.ఆర్.ఎస్ ఎక్కడుంది పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టు లాంటిదని ఘాటుగా విమర్శించారు.ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు,ధన్యవాదాలు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు..

# లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**
**- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు,రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు**
**- ఈ నెల 21వ తేదీన జరుగు "జాతీయ మెగా లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి ఎస్పీ**
**- రాజీ మార్గమే - రాజ మార్గం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ -21వ తేది వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "జాతీయ మెగా లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలు





**- గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీనే బలంగా ఉంది**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)గురువారం నంది హిల్స్ లోని తన నివాస కార్యాలయంలో పెబ్బేరు, శ్రీరంగాపురం, అడ్డాకుల మండలాల్లో 3 వ విడతలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచ్లను, ఉపసర్పంచులను,వార్డు సభ్యులను, ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన నీచ రాజకీయాలు చేసిన గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన సర్పంచులను వార్డు సభ్యులను పెద్ద ఎత్తున గెలిపించారని ఆయన అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ ఎత్తున గెలిచారని, మరోపక్క కాంగ్రెస్ పార్టీ తరపున స్వతంత్రులుగా నిలిచిన అభ్యర్థులకు సైతం అధిక మొత్తంలో ఓట్లు పోలయ్యాయని ఈ ప్రకారంగా చూసుకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని గ్రామాభివృద్ధికి పాటుబడిన సర్పంచులు ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సన్న బియ్యం పంపిణీ, విద్యార్థులకు ఉన్నత విద్య, వసతి గృహాల్లో మెరుగైన భోజన వసతులు, మెరుగైన వైద్య సదుపాయం, ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షలు చేయడం, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, భూమిలేని నిరుపేదలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందివ్వడం, రుణమాఫీ, లాంటి అనేక పథకాలు చేపట్టి గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే చెప్పారు.ప్రస్తుతం విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించేలా పనిచేయాలని ప్రతి ఒక్కరికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండే గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం జరగకుండా చూడాలి

**- ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చర్యల గురించి అవగాహన కార్యక్రమం**

నిజం న్యూస్ డిసెంబర్ 18,( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము ) మండల పరిధిలో ఉన్న పాపకొల్లు పంచాయతీ పుల్లాడు తండా గ్రామంలో ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులకు అడవిలో అగ్ని పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు అగ్ని ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి గౌరెముచ్చు ప్రసాదరావు మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో అడవిలో నిప్పు చెలరాగడానికి ఎన్నో కారణాలు ఉంటాయి అలాంటి కారణాల చేత అడవి తగలబడితే వృక్ష సంపదకు ఎంతో నష్టం జరుగుతుంది మరియు వన్యప్రాణుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది కనుక స్థానిక ప్రజలు అడవిలో నిప్పు పడకుండా మంటలు చెలారేకకుండా జాగ్రత్తలు పాటించాలి మరియు మంటలు చెలరేగితే వాటిని నివారించే ప్రయత్నాలు చేసి అడవి సంపదను కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు నూతనంగా ఎన్నుకోబడ్డ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగినది అని వారు తెలియజేశారు.





# వైరా నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

**- కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం**
**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



డిసెంబర్ 18 నిజం చెపుతాం న్యూస్
వైరా ప్రతినిధి
వైరా నియోజకవర్గ పరిధిలోని
గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్
పార్టీకి ఘన విజయం అందించిన వైరా
నియోజకవర్గ ప్రజలందరికీ నా
హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను
ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరపున అహర్నిశలు
శ్రమించి పని చేసిన ప్రతి నాయకుడు కార్యకర్త అభిమానులకు
నా ప్రత్యేక అభినందనలు మీ అంకితభావం,నిబద్ధత,కృషి
వలననే ఈ ఫలితం సాధ్యమైంది
అలాగే ఈ ఎన్నికలలో గెలుపొందిన ప్రతి సర్పంచ్ గారికి నా
హృదయపూర్వక శుభాకాంక్షలు గ్రామాల అభివృద్ధి,ప్రజల
సంక్షేమమే లక్ష్యంగా మీరు సమర్థవంతంగా పనిచేస్తారని
ఆశిస్తున్నాను
ఈ ఎన్నికల ఫలితాలు నాపై, కాంగ్రెస్ పార్టీపై నియోజకవర్గ
ప్రజలు ఉంచిన విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం మీ
ఆశయాలను,నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా వైరా
నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం
నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా
హామీ ఇస్తున్నాను
ఫలితాలు %-% సమగ్ర లెక్క
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (జూలూరుపాడు
మండలం)
ఖమ్మం జిల్లా (సింగరేణి, ఏనుకూరు, వైరా
రూరల్, కొణిజర్ల మండలాలు)
పరిధిలోని వైరా నియోజకవర్గం
మొత్తం గ్రామపంచాయతీలు : 139
కోర్టు స్టే వల్ల ఎన్నికలు నిలిచినవి : 05
ఎన్నికలు జరిగిన గ్రామపంచాయతీలు :
134
పార్టీ వారీగా ఎన్నికల ఫలితాలు
కాంగ్రెస్ పార్టీ %-105
%బీఆర్ఎస్ పార్టీ %-15
%ఇండిపెండెంట్ %-09
%సీపీఐ%-03
%సీపీఎం %-01
%టీడీపీ %-01
%విజయం ప్రజలది %-%అభివృద్ధి బాధ్యత మాది
మాలోత్ రాందాస్ నాయక్
గౌరవ శాసనసభ్యులు,
వైరా నియోజకవర్గం.

# ఏజెన్సీ గజ..గాజ

**- మన్యం ప్రజలపై చలి పంజా**
**- బయటికి రావాలంటే వనికిపోతున్న ప్రజలు**
**- సాయంత్రం 5 గంటలకే చలి తీవ్రత**



చర్ల డిసెంబర్ 18 (నిజం చెపుతాం) ఏజెన్సీలో చలి పంజ విసురుతోంది.సాయంత్రం 5 గంటలకే మొదలవుతున్న తెల్లారి 10 గంటలైన పోవడం లేదు.దింతో మన్యం ప్రజల రావాలంటేనే చలి తీవ్రతకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా చలి ఉండడంతో ఇంట్లో నుండి బయటకి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి.మంచు సైతం తీవ్రంగా కురుస్తుండడంతో వివిధ పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లే ప్రజలు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.మరోవైపు ఉదయమే పొలం పనులకు ఉరుకులు పరుగులు తీసే అన్నదాతలు సైతం చలి తీవ్రతతో పనులు పక్కనబెట్టాల్సిన పరిస్థితి దాపురించాయి.ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోవడంతో వైద్యాధికారులు సైతం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు... అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దని చెబుతున్నారు.అయితే చలికి రక్షణ లేనిదే బయటికి రాలేని పరిస్థితి ఉందనే చెప్పాలి!

# షైన్ హై స్కూల్ లో చిన్నారులతో ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం శిశు సంక్షేమ శాఖ...






బోనకల్ డిసెంబర్ 18 నిజం చెపుతాం తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన 'చిన్నారులతో ముచ్చట్లు'అనే కార్యక్రమాన్ని గురువారం షైన్ హై స్కూల్ లో నిర్వహించారు.. ఈ మోటివేషన్ కార్యక్రమాన్ని ప్రధాన ఉపాధ్యాయులు స్రవంతి నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో స్రవంతి బాల్య వివాహాలు, మంచి స్పర్శ,చెడు స్పర్శ, మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ వేధింపులు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాల , వాటివల్ల నష్టాల గురించి,ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల గురించి చక్కగా వివరించడం జరిగింది.ఇలాంటి వాటికి బానిస అవ్వకూడదు అని,ప్రమాదం వచ్చినప్పుడు చురుగ్గా ఎలా వ్యవహరించాలి అనే విషయాల గురించి మాట్లాడారు... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ఖమ్మం జిల్లా శిశు సంక్షేమ శాఖ కి, స్రవంతి కి ధన్యవాదములు తెలిపారు... ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం



**- స్వయంగా పాల్గొన్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్,**
**- వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్,**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 18 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ గురువారం నిర్వహించే 'శ్రమదానం %-% పరిశుభ్రత, పచ్చదనం, సమిష్టి భోజనం' కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వయంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఆరోగ్య కేంద్రం సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి లేని ఆనందదాయకమైన పని ప్రదేశాన్ని సృష్టించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో కలిసి ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రం చేసి పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం సిబ్బంది అందరితో కలిసి సమిష్టి భోజనంలో పాల్గొని, పరస్పర సహకారం, ఐక్యత ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో నిర్వహణ విధానాలను పరిశీలిస్తూ వైద్య రికార్డులు, ప్రయోగశాల, ఔషధ విభాగం, టీకాల భద్రత కేంద్రం, ప్రసూతి గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి అవసరమైన సూచనలు, మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, ఆరోగ్య పర్యవేక్షకులు, సహాయక నర్సులు, ఆర్పీలు ఆరోగ్య సేవకులు, ఆశా కార్యకర్తలు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు కొనసాగితే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నేరేడుచర్ల మండలంలో ఉప సర్పంచ్ లు జాబితా

నేరేడుచర్ల, డిసెంబర్ 18/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం ఉప సర్పంచ్ల జాబితా ఎల్లారం జూలకంటి రంగారెడ్డి, కల్లూరు ఉప్పెల్లి మహేష్ బాబు, సోమవరం అడపు గోపీనాథ్, దాచారం బొల్లెద్దు రాధాకృష్ణ, పత్తేపురం ఆర్ సైదులు, పెంచికల్ దిన్న కందుల లలిత, బూర్గుల తండా మాలోతు జ్యోతి, పులగం బండ తండ బానోతు మంగ, రోళ్లవారిగూడెం కొల్లూరి లింగమ్మ, కందుల వారి గూడెం పోలిశెట్టి నాగరాజు, మేడారం పెద్ది సైదులు, జానల్దిన్న చాడ రామకృష్ణారెడ్డి, బక్కయ్య గూడెం కర్నే సరిత, దిర్శించర్ల నన్నెపంగా నరేష్, వైకుంటపురం నాగెళ్ల కృష్ణయ్య, బోడలు దిన్న వంగాల మట్టారెడ్డి, చిల్లేపల్లి బురిగోర్ల సైదులు లాల్ లక్ష్మి పురం ఉప సర్పంచ్ ఎదురుగట్ల చిన్న ధనమ్మ ఎన్నికయ్యారు

# జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయురాలు షేక్ రహేన బేగం



కోదాడ, డిసెంబర్ 18(నిజం చెపుతాం) మేళ్లచెరువు మండలం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రామాపురం పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ రెహానా బేగం జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సిసిఆర్టి) కేంద్రంలో నవంబర్ 26 నుండి డిసెంబర్ 16 వరకు నిర్వహించిన ఇన్ సర్వీస్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె విజయవంతంగా పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులతో కోదాడు వాసి అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఉపాధ్యాయురాలు ఎస్.కె రెహనా బేగం ఎంపికై పాల్గొని ఈ శిక్షణలో బోధనా విధానాలు, సాంస్కృతిక విలువలు, విద్యలో నూతన పద్ధతులపై ప్రత్యేక అవగాహన పొందారు. శిక్షణ కాలంలో మెరుగైన ప్రతిభ కనబరిచి అవార్డును అందుకోవడం ద్వారా రామాపురం పాఠశాలకు, మేళ్లచెరువు మండలానికి గర్వకారణంగా నిలిచారు. జాతీయ స్థాయిలో శిక్షణకు ఎంపికై అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఆమెను ఘనంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని వారు తెలిపారు.

# లింగంపల్లి క్యాండియర్ లో భారీ అగ్నిప్రమాదం





**- నిర్మాణ ప్రాంగణంలో పేలిన సిలిండర్లు.. తప్పిన ప్రాణాపాయం.**

**- అక్రమంగ షెడ్లను వేసి కూలీల బ్రతుకులతో ఆడుకుంటున్న క్యాండియర్ నిర్మాణ సంస్థా.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సంటా మేరీ స్కూల్ పక్కనా నిర్మిస్తున్న క్యాండియార్ కన్స్ట్రక్షన్ లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక భారీ నిర్మాణ ప్రాంగణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

పూర్తి వివరాల్లోకి వివరాల్లోకి వెళ్తే..

లింగంపల్లి రైల్వే స్టేషన్ పక్కనే క్యాండియర్ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న 50 అంతస్తుల భారీ భవన నిర్మాణ స్థలంలో ఈ ప్రమాదం జరిగింది. అక్కడ పనిచేసే నిర్మాణ రంగ కూలీల నివాసం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ క్రమంలో షెడ్లలో ఉన్న వంట గ్యాస్ సిలిండర్లు ఒకదాని తర్వాత ఒకటి పేలడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇప్పటివరకు దాదాపు ఆరు సిలిండర్లు పేలినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో కూలీలందరూ భవన నిర్మాణ పనుల్లో ఉండటంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. షెడ్లలో ఎవరూ లేకపోవడంతో పెను విషాదం తప్పిందని . అయితే, పేలుళ్ల ధాటికి షెడ్లు పూర్తిగా దగ్ధమవడంతో పాటు, కూలీల సామాగ్రి కాలిబూడిదైంది. సమాచారం అందుకున్న వెంటనే చందనగర్ పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వరుసగా సిలిండర్లు పేలుతుండటంతో మంటలు ఆర్పడం సిబ్బందికి సవాలుగా మారింది. ప్రస్తుతం మంటలు అదుపులోకి వస్తున్నాయని, ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చందానగర్ పోలీసులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్..

**- తమ పార్టీ తరపున 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించిందా**

**- బీసీ నేత ధనుంజయ నాయుడు ప్రశ్న**



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తమ పార్టీ తరఫున బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిందా అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ప్రశ్నించారు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయము రాజ బహదూర్ గౌర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత బీసీ బిల్లును శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారు బీసీ బిల్లు ఆమోదం పొందకుండా మోకాలడ్డారని, ఆ సందర్భంలో తమ పార్టీ తరపున బీసీలకు 42% కల్పిస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి....పిసిసి అధ్యక్షులు ప్రకటించి ఉన్నారని ఏ జిల్లాలో 42 శాతం రిజర్వేషన్ కల్పించారో శ్వేత పత్ర%శీ% విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు త్వరలో రానున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో నైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే..... చట్టం వచ్చాకే ఎన్నికల నిర్వహించాలని తొందరపడి ఎన్నిక నిర్వహించి బీసీలకు అన్యాయం చేయవద్దని ఆయన కోరారు తప్పుడు ప్రకటనలతో ఎన్నికలకు వెళితే ఫలితాలు కూడా అదే పద్ధతిలో వస్తాయని గ్రామపంచాయతీ ఎన్నికలు నిరూపించాయని కోమాలో ఉండి, సుప్త చేతనావస్త లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజాక్షేత్రంలో ఊపిరి పోసుకున్న విషయాన్ని పాలకులు నిశితంగా గమనించాలని బీసీలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత శాసనసభ ఎన్నికల్లో ఓట్లు వేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గమనంలో ఉంచుకొని బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రయాణం చేయాలని అఖిల పక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లి బీసీ బిల్లు ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని అవసరమైతే దేశ వ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు

# కాట్రోని తాండ అభివృద్దే తమ ధ్యేయం

**- సర్పంచ్ కాట్రవత్ శాంతి నంధ్యా నాయక్...**



మాడ్గుల, డిసెంబర్ 18(నిజం చెపుతాం): తాండ అభివృద్దే తమ ధ్యేయమని నూతనంగా ఎన్నికైన కాట్రోని తాండ సర్పంచ్ కాట్రావత్ శాంతి నంద్యా అన్నారు. సందర్భంగా గురువారం తాండలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ స్వాతి వార్డు సభ్యులను తాండ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. 8 కి 8 వార్డు సభ్యులను సర్పంచిని గెలిపించిన అండవాసులకు రుణపడి ఉంటానని అన్నారు. తండావాసుల సమిష్టి కృషితో తండాను అభివృద్ధి చేసుకుందామని ఆమె కోరారు. సమిష్టి కృషితో, నాయకుల సహకారంతో నిధులు తెచ్చి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మౌలిక వసతుల కు కృషి చేస్తానని ఆమె చెప్పారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తుర్కలపల్లి వార్డు సభ్యులు



షాద్ నగర్ డిసెంబర్ 18( నిజం చెపుతాం )కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని ఈ పార్టీ అందరికీ సమాన న్యాయం చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం లేమామిడి గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ తుర్కలపల్లి గ్రామ టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో గురువారం లాంఛనంగా చేరారు. ఆయన అనుచరులతో కలిసి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ కండువాతో ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు..

# ఫణిగిరి ప్రజలకు రుణపడి ఉంటా...

**- జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ దిశగా తొలి అడుగులు**

**- దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతా**

**- గ్రామ కాంగ్రెస్ పార్టీ, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి**



నాగారం డిసెంబర్ 18.నిజం చెపుతాంనాగారం మండలం ఫణిగిరిగ్రామ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలు ఇచ్చిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎర్ర సావిత్రి యాదగిరి హృదయపూర్వక స్పందన వ్యక్తం చేశారు.ఫణిగిరి ప్రజలు నన్ను గెలిపించారు ఇది నా జీవితంలో పెద్ద గౌరవం ఈ విశ్వాసానికి నేను రుణపడి ఉంటాను. ఇప్పుడు ఊరు ను జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దటం నా పుణ్య కర్తవ్యం అని ఆయన ప్రకటించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రజలతో సమావేశమైన ఎర్ర సావిత్రి యాదగిరి అభివృద్ధి దిశగా చేపట్టబోయే కార్యక్రమాలను వెల్లడించారు. గ్రామంలో తక్షణం పరిష్కారం అవసరమైన సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు.

అభివృద్ధి దిశగా ఎర్ర సావిత్రి యాదగిరి సంకల్పం

- ప్రతి వీధికి శాశ్వత రహదారులు
- పారిశుధ్యానికి ప్రత్యేక బృందం ఏర్పాటు
- స్ట్రీట్లైట్స్ సమృద్ధిగా ఏర్పాటు
- తాగునీటిలో ఇబ్బందులు లేకుండా కొత్త పైపులైన్ల ఏర్పాటు
- పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు
-యువతకు క్రీడా సౌకర్యాలు, మైదానాల అభివృద్ధి
- మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు

సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా%ొ% సేవే లక్ష్యంగా పని చేస్తానని ఎన్నికల సమయంలో చెప్పాను. ఇప్పుడు ఆ మాటను కార్యరూపంలో పెట్టే సమయం వచ్చింది. ప్రతి ఇంటికి చేరి ప్రజల సూచనలు తీసుకుంటా. గ్రామాభివృద్ధి పట్ల ఏ పని చిన్నది కాదు ఏ సమస్య పెద్దది కాదు అని ఎర్ర సావిత్రి యాదగిరి అన్నారు.సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలువగా గ్రామ ప్రజల్లో ఆనంద వాతావరణం నెలకొంది. పెద్దలు, యువత, మహిళలు అందరూ ఎర్ర సావిత్రి యాదగిరి విజయాన్ని తమ విజయం గా భావిస్తున్నారు.ఫణిగిరి అభివృద్ధి శకానికి నాంది పలికిన ఎన్నికల ఫలితాలు గ్రామంలో కొత్త ఆశలు రేపాయి.ఫణిగిరి పేరు జిల్లాలో ప్రతిష్ఠగా నిలిపేలా పనిచేస్తా. మాట ఇచ్చాను%ొ% మాట నిలబెట్టుకుంటా అని ఎర్ర సావిత్రి యాదగిరి మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏంఎల్ ఏ బిఆర్ఎస్ పార్టీ లో ఉన్నారా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారా?





శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయం ప్రకారం ఏంఎల్ఏ బీ.ఆర్.ఎస్ పార్టీ లోనే వున్నారు? ఏంఎల్ఏ నీ బి ఆర్ ఎస్ పార్టీ నే ఉంటే 21 తేదీ నాడు కి.సి.ఆర్ అధ్యక్షతన బీ ఆర్ ఎస్ జీవన్ లో జరిగే సమావేశానికి బీ ఆర్ ఎస్ కండువా కప్పు కొని సమావేశానికి హాజరు కావాలి. బీ.ఆర్ ఎస్ పార్టీ సమావేశనికి మీరు హాజరు కానీ ఎడల శేరిలింగంపల్లి ప్రజలు బీ.ఆర్ ఎస్ పార్టీ లో మీరు వున్నారు అని ఎలా నమ్ముతారు. ఇప్పటి నుండి శేరిలింగ్గంపల్లి నియోజకవర్గంలో జరిగే బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమాలకు బీఆర్ఎస్ కండువా వేసుకొని పాల్గొనాలి.. సర్వే నెంబర్ 307 గాజులరామరం, మీ కుటుంభం పేరు మీద ఉన్న భూమిని కాపాడుకోవడానికి, శంషి గూడ సర్వే నెంబర్ 57 లోని వివాద ప్రభుత్వ భూమిని పరిష్కరించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ లోకి పోయారు అని ప్రజలు అనుకుంటున్నారు. మీ సహచర కుకట్పల్లి ఏం ఎల్ ఏ కృష్ణా రావు ఐ డి పి ఎల్ భూములను ఆక్రమించాడు అని ఆరోపణలను ఆయన స్వయంగా కేంద్ర ప్రభుత్యానికి రాష్ట్ర ప్రభుత్యానికి విజిలన్స్ కు తన మీద విధారణ జరిపి నిజానిజాలను నిరూపించాలని తనపై తానే లిఖితపూర్వకంగా విచారణ కోరడం జరిగినది వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. శేరిలింగంపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఎం ఎల్ ఏ అయిన మీరు మీ మీద వచ్చిన ఆరోపణలను తప్పుడు. సమాచారం అని నిరూపించుకొనుటకు...ఎం ఎల్ ఏ కృష్ణ రావు లాగా మీరు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి, విజిలెన్స్ కు నీ పై ఆరోపణలను విచారణ జరపాలని నిజానిజాలను నిరూపించాలని దర్యాప్తు సంస్థలను కోరి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి మీ కాంగ్రెస్ ప్రభుత్వం మీ వివాద భూముల పై విజిలెన్స్ విచారణ ఎందుకు వేయట లేదు అందుకే మీ పై వచ్చిన ఆరోపణలు నిజమే అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. నియోజవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా లో మీడా మాట్లాడిన వార్తలను ప్రజాలు విన్నారు చూసారు... స్పీకర్ కోర్ట్ లో తీర్పు అనుకూలంగా వచ్చిన రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ప్రజలు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి తగిన బుద్ధి చెబుతారు. బీ.ఆర్ ఎస్ పార్టీ కాదు గుర్తు మీద ఓటు వేసి ఎం ఎల్ ఏ గెలిపించిన ప్రజలను అవమానించకుండా.. నియోజకవర్గం పరువు తీయకుండా.. కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని గుండె మీద చేయివేసికొని ప్రజలకు సమాధానం చెప్పాలని అది నిజమే అని ప్రజలు నమ్మలంటే రేపటి నుండి బీ.ఆర్.ఎస్ పార్టీ కండువా వేసుకొని తిరగాలి అని, లేని యెడల ఎం ఎల్ ఏ పదవికి రాజీనామా చేసి తిరిగి శేరిలింగంపల్లి ప్రజల తీర్పు కోరాలని మేము శేతిలింగంపల్లి బీ.ఆర్. ఎస్ పార్టీ నాయకులం కార్యకర్తలం అందరం డిమాండ్ చేస్తున్నాం....

# ప్రజా ప్రభుత్వం పై నమ్మకంతోనే నన్ను ఆదరించారు

**- గుడి తండ సర్పంచ్ వడిత్యవత్ మధు**

మాడ్గుల, డిసెంబర్ 18(నిజం చెపుతాం): ప్రజా ప్రభుత్వం పై నమ్మకంతోనే ఈనెల 17న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వడిత్యా వత్ మధు కు తండావాసులు పట్టం కట్టారు.ఈ మేరకు సర్పంచ్ మధు ను, వార్డు మెంబర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన తండావాసులతో మాట్లాడుతూ గుడితాండను రాజకీయాల కతీతంగా అందరితో కలిసి పని చేస్తానని అన్నారు. తాండా అభివృద్ధికి అందరి సూచనలు సలహాలు తీసుకుంటానని చెప్పారు.గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఉప సర్పంచ్ దన్సింగ్ వార్డు సభ్యుల సహకారం తో మౌలిక సౌకర్యాలపై ఎమ్మెల్యే ప్రభుత్వ సహకారం తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పే దమ్ము ఉందా..?



శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం, భారాసలో ఉన్నట్లుగా చెప్పుకొని ప్రజలను మోసం చేయడం అన్యయ్యం, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..? పార్టీలు మారే ఊసరవెల్లుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ప్రజా పోరాటాలు చేస్తాం, శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం, కాంగ్రెస్ ప్రభుత్వంపై శేరిలింగంపల్లి యువ నేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగంను పట్టుకొని తిరుగుతారని, రాజ్యాంగ స్ఫూర్తి అని చెబుతారని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం ద్వంద నీతికి పరాకాష్ట అన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ లపై స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక నేతలతో కలిసి సమావేశం అయ్యారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై పోరాడుతామన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారని రాష్ట్రంలోని ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవం కాదా..? అని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ప్రశ్నించారు. దమ్ముంటే ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని సవాల్ చేశారు. భారాసలో ఉన్నట్లుగా చెప్పుకునే ధైర్యం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఉందా..? అని మండిపడ్డారు. ప్రజలు పిచ్చోళ్లు కాదని, అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. శేరిలింగంపల్లిలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..? చెప్పాలన్నారు. పార్టీలు మారే ఊసరవెల్లుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజా పోరాటాలు చేస్తామని, రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి మాజీ ప్రధానకార్యదర్శి గంగారాం సంగరెడ్డి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ బి సి నాయకులు ముద్దంగుల మల్లేష్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, వసంత్ నాయుడు, నవీన్ రెడ్డి,పవన్ యాదవ్, కోటేష్,జస్వంత్, వరుణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సాయి బాబా ఆలయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ...

**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**





శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ క్యాలెండర్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. శిరిడీ సాయిబాబా బోధనలు సర్వమానవాళికి ఆదర్శమని, శ్రద్ధ సబూరి అనే సాయిబాబా సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రాంత ప్రజల శ్రేయస్సు,శాంతి, సుఖసంతోషాలతో నిండిన జీవితం కోసం సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ బొంత వెంకట నరసింహ మూర్తి,కార్యదర్శి భిక్షాల రావు, కోశాధికారి ఫణి కిషన్,ఆలయ కమిటీ సభ్యులు రమణి, విశాలాక్షి, సదానంద్, బండ రామ రెడ్డి, అశోక్ రాజు, మహేష్, ముక్తేశ్వర రావు, సుబ్రమణ్యం, ఫణీంద్ర, అశోక్, సత్య నారాయణ, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, ఈశ్వరయ్య,అరుణ్, తిరుపతి, రాజు, శ్రీను, గోవింద్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ లైన్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం ఆలస్యం పై పి డి ఎస్ యూ ఆగ్రహం



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్లను హైస్కూల్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అక్కడున్న సమస్యలను పరిశీలించి మధ్యాహ్న భోజన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు %దీ%.వెంకటేష్ మాట్లాడుతూ స్కూల్లో మధ్యాహ్న భోజనం లేట్ అవ్వడాన్ని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం టైం 12:30కాగా 12:45అవుతున్న కూడా అన్నం స్టవ్ పైన ఉండడన్ని తీవ్రంగా ఖండించారు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు విద్యారంగాన్ని బలోపితం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్నట్టుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి అని అన్నారు. అంతేకాకుండా కనీసం గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు జిల్లా కేంద్రం చదువుకోవడం కోసం రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా సరిగా లేదని అన్నారు. అట్లాగే డిపో అధికారులు కనీస వారి బాధ్యతను కూడా సరిగా నిర్వర్తించడం లేదు అని వారు అన్నారు. ఇది ప్రభుత్వ లోపము లేక అధికారుల నిర్లక్ష్యంమో అర్థం కావట్లేదని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వదులుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షంలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులతో కలిసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రోడ్ ఎక్కడానికైనా సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహిపాల్, సురేష్ తో పాటు స్కూల్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 18(నిజం చెపుతాం) నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ లో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ( జిజిఖనా) ఆసుపత్రిలో ఈనెల 20వ తేదీ (శనివారం) చిన్న పిల్లలకు ఉచిత గుండె వైద్య చికిత్సల శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. గుండె వ్యాధి కి సంబంధించిన లక్షణాలున్న పిల్లలు, ముఖ్యంగా ఎదుగుదలలో లోపం, బరువు పెరుగుదల లోపం, ఆహారం తీసుకునేటప్పుడు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడిచిన, మెట్ల ఎక్కిన, ఆయాసం ,అలసట,గుండె నొప్పి, పెదవులు, నాలుక మరియు గోరు నీలం రంగులో మారడం గుండె దడ ,గుండె వేగం పెరగడం, లేదా తగ్గడం గతంలో గుండె జబ్బులు ఉన్నట్లయితే 0 నుంచి 18 సంవత్సరాల వయసున్న పిల్లలందరినీ పరీక్షించడం జరుగుతుందనీ కావున పై లక్షణాలున్న పిల్లలని వైద్య శిబిరానికి తీసుకురావాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని చెప్పారు. గుండె సమస్యలు ఉన్న పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి గ్రామానికి విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**- విద్యార్థుల సమయానికి బస్సు కల్పించని డిపో మేనేజర్ రాజీనామా చేయాలి**

**- 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రతినెల బస్సు చార్జీలు చెల్లిస్తున్న విద్యార్థుల, ఆవేదన పట్టించుకోని డిఎం**

**- ప్రతిరోజు విద్యార్థులు గ్రామాల్లో మరియు నారాయణపేట డిపోలో బస్సుల కోసం పడిగాపులు కాస్తూ అలసిపోయి ఆటో మరియు జీపులకు చార్జీలు పెట్టుకొని వెళుతున్న పరిస్థితి ఉంది**



నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 ( నిజం చెపుతాం)అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 5:00 గంటలకు నారాయణపేట డిపో ముందు ధర్నాకు దిగారు ప్రతిరోజు నారాయణపేట నుండి అమ్మిరెడ్డి పల్లి గ్రామం మరియు కోటకొండ తిరుమలాపూర్, భూనేడు, కంసాన్ పల్లి, కానుకుర్తి, ఇట్లాపూర్, గాదుప్ప, అమీన్పూర్, జిల్లాల్పూర్, పేరపల్లా ఒత్తుగుండ్ల, గ్రామాలకు స్కూల్ సమయానికి ఉదయం 8:30 కు బస్సులు రాకుండా స్కూల్ మరియు కళాశాల టైము అయిపోయాక 10 మరియు 10:30 టైం లో గ్రామాలకు బస్సులు వస్తున్నాయి అని అనేకసార్లు విద్యార్థులకు చాలా ఇబ్బంది అవుతుంది అని వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఏమాత్రం స్పందించని డిఎం ఈరోజు సాయంత్రం ధర్నా చేస్తున్న క్రమంలో ఈ ధర్నాకు ఏబీవీపీ, మరియు పిడిఎస్ యు అన్ని విద్యార్థి సంఘాలు డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్ల ఈరోజు విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుంది ఏదో ఒక సాకుతో సీఎం పర్యటన పేరుతో,మరియు పీఎం పర్యటన పేరుతో లేదా ఇతర ఇతర కారణాలతో ఈరోజు ఎలక్షన్ పేరుతో బస్సులు రాలేను పరిస్థితి ఉంది అని చెప్పి హైదరాబాదు మరియు మహబూబ్నగర్ ఇతర పెళ్లిళ్లకు మరియు ఫంక్షన్లకు నారాయణపేట డిపో బస్సులు పంపిస్తూ విద్యార్థులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్న డిపో మేనేజర్ నిర్లక్ష్యాన్ని విడనాడాలని రెండు గంటలకు పైగా మెయిన్ రోడ్ పై రాస్తారోకో నిర్వహించిన కూడా డిపో మేనేజర్ విద్యార్థుల దగ్గరికి రాకపోవడంతో విద్యార్థులు ఆవేశానికి గురి అయ్యి డిపో మేనేజర్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి అల్లరి చేయడంతో బూనేడు మరియు ఇట్లాపూర్, యానగుంది బస్సు వేయడం ద్వారా విద్యార్థులు అన్ని గ్రామాలకు వెళ్లిపోవడం జరిగింది రేపటి నుండి ప్రతి గ్రామానికి సమయానికి బస్సు కల్పిస్తాను అని ఆమె ఇవ్వడంతో ధర్నా విరమించుకోవడం జరిగింది...

# ఆదిలాబాద్: పత్తి నాణ్యత తగ్గడంతో ధర తగ్గింపు - క్వింటాలుకు రూ. 50 కోత

నేరడిగొండ /ఆదిలాబాద్ డిసెంబర్ 18(నిజం న్యూస్, ప్రతినిధి) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోళ్లపై కీలక ప్రకటన వెలువడింది. పత్తి నాణ్యతా ప్రమాణాలు తగ్గడంతో, భారత పత్తి సంస్థ సిసిఐ కొనుగోలు ధరను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 22, 2025 సోమవారం నుండి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి.

వివరాలు:


ధర తగ్గింపు: ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న బిబి ఎస్ పి ఎల్ ఎం ఓ డి రకం పత్తి ధర నుండి ఎం ఈ సి హెచ్ ఎం ఓ డి రకానికి మారుస్తూ, క్వింటాలుకు రూ. 8010/- (రూ. 50/- తగ్గింపుతో) చొప్పున కొనుగోలు చేయనున్నారు.


కారణం: మార్కెట్‌కు వస్తున్న పత్తి శాంపిళ్లను ల్యాబ్‌లో పరీక్షించగా, పత్తి పింజ పొడవు ( స్టెప్ లే లెంత్ ) 27.5 ఎం ఎం నుండి 28.5 ఎం ఎం కన్నా తక్కువగా ఉన్నట్లు మరియు మైక్రోనీర్ వాల్యూ 3.5 నుండి 4.7 ఉన్నట్లు సి సి ఐ అధికారులు గుర్తించారు. ఇది వారి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో ధర తగ్గింపు నిర్ణయం తీసుకున్నారు.

రైతులకు సూచన: రైతులు తమ పత్తిలో కొడి మరియు రంగు మారిన పత్తిని కలపకుండా వేరు చేసి, నాణ్యతా ప్రమాణాల ప్రకారంగా మార్కెట్ యార్డుకు తీసుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు కోరారు.

ఈ విషయాన్ని గమనించి రైతులందరూ వ్యవసాయ మార్కెట్ కమిటీకి మరియు సీసీఐ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆహ్వాన పత్రాల ద్వారా తల్లిదండ్రులను ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలి




– పి టి ఎం డిసెంబర్ నెల సమావేశాలు తేదీ 20 12 2025 (మూడవ శనివారం)న అన్ని ప్రభుత్వ యాజమాన్య (గవర్నమెంట్ ఎల్ బి/ కేజీబీవీ/ టి జి ఎం ఎస్ పాఠశాలలలో విధిగా నిర్వహించాలి డిసెంబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఆహ్వాన పత్రాల ద్వారా సమావేశాలకు తల్లిదండ్రులను ఎక్కువ సంఖ్యలో ఆహ్వానించాలి అందరూ తల్లిదండ్రులు హాజరు అయ్యే విధంగా చూడాలి ప్రతి పాఠశాలలో పిటిఎం సమావేశ సందర్భంగా పిటిఎం బ్యానర్ పెక్సీ ను తప్పకుండా ప్రదర్శించాలి ఈ సమావేశంలో జెండాలోని అంశాలు చర్చించాలి జెండా ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలి ఈనెల పిటిఎం పోషక ఆహారం మహోత్సవం ఇవ్వబడిన పోస్టర్ల ల ప్రకారం అన్ని తరగతుల విద్యార్థులకు పోషక ఆహార మహోత్సవం అంశం గురించి అందుబాటులో ఉండే పోషక విలువలతో కూడిన 10 రకాల ఆహార పదార్థాలు గురించి వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించి వారితో చర్చించాలి దీనికి సంబంధించిన కరపత్రం జత చేయబడుతుంది తల్లిదండ్రులు తమకు వీలైన ఏవైనా ఒక పోషక పదార్థాలు తయారుచేసి పాఠశాలలో ప్రదర్శించాలి వాటి ప్రయోజనాలు తెలుపాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు బాలశక్తి కార్యక్రమంలో భాగంగా మీ పాఠశాలలోని విద్యార్థుల హెల్త్ కార్డులో ఆరోగ్య శాఖ వారి సహకారంతో పూర్తి వివరాలు నింపాలి ఐరన్ లోపం గల విద్యార్థుల వివరాలను తల్లిదండ్రులకు తెలుపాలి వారు తినవలసిన ఆహారం టాబ్లెట్ వాడకంపై అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు స్నాక్స్ పదవ తరగతి సన్నద్ధత స్లిప్ పరీక్షలు సామర్థ్యాల వారి విద్యార్థుల గురువుల ఏర్పాట్లు ప్రత్యేక అభ్యాసాల గురించి తెలుపాలి తల్లిదండ్రులు అందరి సమక్షంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు సంబంధించి ఆన్లైన్ లో తీసుకుంటున్న ముఖ్య గుర్తింపు హాజరు విధానం గురించి వారికి వివరించి తద్వారా విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా తల్లిదండ్రులకు సూచనలు చెయ్యాలి 100% హాజరు నమోదయ్యేలా వారిని సహకరించమని కోరాలి పిటిఎం సమావేశం ఫోటో తీసి మినిట్స్ రాసి వాటిని సమావేశం అనంతరం ఐ ఎస్ ఎం ఎస్ పోస్టల్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ నందు అదే రోజు నమోదు చేయాలి సమావేశం ఫోటో రాసిన మినిట్స్ ఫోటో వెంట వెంటనే మొబైల్ లో తీసి పెట్టుకుంటే సాయంత్రం కూడా యాప్ లో నమోదు చేయవచ్చు అని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు

# నూతన సర్పంచ్ ను సన్మానించిన స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



గుడిహత్నూర్ డిసెంబర్ 18 (నిజం చెపుతాం ప్రతినిధి)గుడిహత్నూర్ మండలం లోని, గురుజా గ్రామం లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ జాదవ్ కల్పనా ను, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన నివాసం లో ఘనంగా సన్మానించారు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గం లో మన పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకుందని, ఇదే ఉత్సహంతో పని చేస్తూ, ముందుకు వెళ్లాలని, వచ్చేది మన ప్రభుత్వమేనని, ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ, గ్రామం లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ, ముందుకు వెళ్లాలని కోరారు, ఆయన వెంట సర్పంచ్ భర్త రమేష్, స్థానిక బి అర్ ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు

# గ్రామ సింహాల దాడిలో 40 గొర్రెలు మృతి

నేరడిగొండ డిసెంబర్ 18(నిజం న్యూస్,ప్రతినిధి ):
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి కుక్కల దాడిలో 20 గొర్రెలు చనిపోయిన ఘటన నియోజకవర్గంలో చోటుచేసుకుంది. బోథ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నివాసం ఉంటున్న ఏకులారి పోతన్నకు చెందిన దాదాపు 80 మేకలు, గొర్రెలను తన ఇంటి వద్ద ఉన్న మేకల కొట్టంలో ఉంచాడు. అయితే బుధవారం అర్ధరాత్రి మేకల కొట్టంలో ఉన్న గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయడంతో దాదాపు 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అంతేగాకుండా 10 చిన్న మేక పిల్లలు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. వీటి విలువ దాదాపు నాలుగు లక్షల రూపాయల వరకు ఉ ండడంతో మేకల యజమానితో పాటు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మేకలు కాస్తూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందజేయాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరుతున్నారు.




# బైంసా పట్టణంలోని పలు సమస్యలు గురించి మున్సిపల్ (డిఈ)సంతోష్ కుమార్ కి వినతి పత్రం





డిసెంబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బైంసా పట్టణంలోని పలు వార్డులలో సమస్యల పరిష్కారాన్ని కొరకై బైంసా పట్టణంలోని మునిసిపాలిటీలో (డిఈ) సంతోష్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా కిసాన్ గల్లీలోని 7వార్డ్ 14వ వార్డు 15వ వార్డు 1 వార్డులలో మిషన్ భగీరథ వాటర్ లీకేజ్ అయినందున రోడ్లపై పారుతున్నాయని ఎల్లా గౌడ్ సబ్ ఇంటి ముందర నుంచి మన గల్లీ పోలీస్ స్టేషన్ వరకు వాటర్ లీకేజ్ అయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్య నా వరకు తీసుకురావడంతో సమస్యను మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లండి అని తెలియజేయడం జరిగింది అదేవిధంగా 14వ వార్డులోని కిసాన్ గల్లీలోని హల్దా లక్ష్మన్న ఇంటి ముందరకి కల్వర్టు డ్యామేజ్ అయిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఒకటో వార్డ్ గట్టు మైసమ్మ కల్వట్లు పాడై గత కొద్ది రోజుల నుండి అప్పటికి అధికారులు కానీ నాయకులు కానీ పట్టించుకున్న పాపాన పోలేరు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్య సమస్యగానే ఉన్నది కానీ పరిష్కరించాలని మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారి తెలిపారు ఈ వినతి పత్రం అందజేసిన వారు రావుల రాము కిరణ్ బొలిశెట్టి రాకేష్ ముల్లావార్ అనిల్ పల్సి పండరి సమస్యలను వివరించారు వినతి పత్రం తీసుకున్న అధికారి సమస్యను గత రెండు మూడు రోజుల లోపల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఇందుకుగాను రావుల రాము కృతజ్ఞతలు తెలిపారు

# "ఆర్జీయూకేటీ ఆంగ్ల శాఖ సహాయాచార్యునికి డాక్టరేట్"

డిసెంబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఆర్జీయూకేటీ అంగ్ల విభాగం లో సహాయాచార్యుడుగా పని చేస్తున్న గుజ్జరి శంకర్, తెలంగాణ విశ్వవిద్యాలాయం ప్రొఫెసర్ మనోజ పర్యవేక్షణలో "ఎ క్రిటికల్ స్టడీ ఆన్ మేజర్ థీంస్ అండ్ ఇష్యూస్ ఇన్ ద సెలక్టెడ్ నావెల్స్ ఆఫ్ చేతన్ భగత్" అనే అంశం మీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించి పి.ఎచ్.డి పట్టాని పొందడం జరిగిందిఈ సందర్భంగా డాక్టరేట్ పట్టాని సాధించిన గుజ్జరి శంకర్ ని ఉపకులపతి, ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ ఈ మురళి దర్శన్ , డీన్ డా. ఎస్. విఠల్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



# సామాజిక సేవకుడు షేక్ ముజాహిద్ కు ఉత్తమ సేవా పురస్కారం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం) తెలంగాణ ముస్లిం ఏక్తా అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘం సేవకులు శేఖ్ ముజాహిద్ కు నిర్మల్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం ఇచ్చి ఘనంగా సన్మానించారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకలలో ఆయన సేవలను గుర్తించి సీనియర్ సివిల్ జడ్జి రాధిక జిల్లా ఖజానా అధికారి సరోజన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా మెమొంటో శాలువాలతో సన్మానించారు. తెలంగాణ ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ సేవలను గుర్తించి అన్ని రంగాలలో సేవలు అందిస్తున్నట్లు ఎం.సీ లింగన్న కృతజ్ఞతలు తెలిపారు. మీ సొసైటీకి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఇందులో పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎంసీ లింగన్న, సీనియర్ పాత్రికేయులు ఎంఏ వసిం షకీల్ , మహమ్మద్ ఉస్మాన్, పత్తి శివప్రసాద్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: శ్రీహరి రావు

## - హస్తం పార్టీలో చేరిన యాకర్ పల్లి సర్పంచ్ దివ్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండలం యాకర్ పల్లి గ్రామంలో రెండవ విడత సర్పంచ్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలిచిన వడ్లకొండ దివ్య నవీన్ మంగళవారం హస్తం పార్టీలో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధి తిరిగి మొదలైందని,రెండేళ్ల నుంచి గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్ దివ్యను ఆయన అభినందించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హదిల్, మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అయిర నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుమారి గ్రామ సర్పంచ్‌గా అగ్గిమల్ల గోదావరి


## - లాస్మన్న

ఉప సర్పంచ్ గా ఆడెపు రవీందర్ నేరడిగొండ డిసెంబర్ 18(నిజం నిజం న్యూస్, ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో మూడవ విడత ఎన్నికల్లో సర్పంచ్ గా అగ్గిమల్ల గోదావరి – లాస్మన్న, ఉప సర్పంచ్ గా ఆడేపు రవీందర్, వార్డు సభ్యులుగా వొర్స సాయికిరణ్ యాదవ్, వొర్స సునీత, ఆరెపల్లి విజయలక్ష్మి, గుండ్ల. సంతోష్,తెడ్డోజీ లలిత, నందడెపు రవి, సీడం సంబు, జాదవ్ ఆకాష్. బొజ్జ వనిత, గెలుపొందరు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న నిజం న్యూస్, ప్రతినిధి తో మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ గా నన్ను భారీ మెజారిటీతో గెలుపొందించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు సభ్యులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# నిర్మల్ జిల్లాలో బిజెపి బలపరిచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్ ల ఆత్మీయ సన్మాన సభ




డిసెంబర్ 18 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) శుక్రవారం రోజున నిర్మల్ జిల్లాలో బిజెపి బలపరిచిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించడం జరగనున్నది ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు బిజేఎల్పి నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్ బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు మండల గ్రామ ముఖ్య నాయకులు బూత్ అధ్యక్షులు తప్పక హాజరు కావాలని కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు స్థలము రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్మల్ ఉ దయం 10 గంటలకు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు భారతీయ జనతా పార్టీని ఉద్దేశించి మాట్లాడాను అన్నారు కార్యకలాపాల గురించి పల సూచనలు చేస్తారని ఈ ఈ సందర్భంగా సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డ్ మెంబర్లకు పరిపాలన గురించి దిశా నిర్దేశం చేస్తారని ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి రావాలని బిజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు

# ఫర్ పీస్ అండ్ లెర్నింగ్ స్కాలర్షిప్ 2025-2026 కు ఆర్జీయూకేటీ బాసరా విద్యార్థుల ఎంపిక



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)భారతదేశంలోని ప్రతిభావంతులైన అమ్మాయిలకు విద్య ద్వారా సాధికారత కల్పించే ఒక లాభాపేక్షలేని సంస్థ అయిన ప్రిన్స్టన్ ఫౌండేషన్ ప్రతి ఏడాది ఇచ్చే ఉపకార వేతనానికి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ మాట్లాడుతూ, విద్యార్థినిలు ఈ ఉపకార వేతనానికి ఎంపికవడం ఆర్జీయుకేటీలో మహిళా సాధికారతను,విద్యా నిబద్ధతను సూచిస్తుందని, ఈ స్కాలర్‌షిప్‌లు మహిళా విద్యార్థులకు ఉన్నత విద్యలో ఆర్థిక సహాయం, ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్ అందించి, వారిని సామాజిక నాయకులుగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయన్నారు. ఓ.ఎస్డి. ప్రొఫెసర్ ఇ. మురళీధర్షన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు తమ అకడమిక్ ప్రదర్శన, కఠోర దీక్ష, నిబద్ధతల పట్ల శ్రద్ధ చూపుతున్నారని,అందుకు నిదర్శనం ఈ విద్యార్థులని అన్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్,ఢిల్లీ విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం,శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్, ఐ.ఐ.ఎస్.ఇ.ఆర్, మొదలైన విద్యాసంస్థలతో పాటు ఆర్జీయూకేటీ కూడా ఈ ఘనత సాధించినందుకు అధ్యాపకులు ఇతర అధికారులు విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డా. ఎస్. విఠల్, డా. మహేశ్, ఎస్. శేఖర్, ఉపకార వేతన కార్యాలయ సిబ్బంది జి.శ్వేత, చిన్నారెడ్డి, హిమబిందు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా వాసికి వ్యవసాయ విభాగం లో బంగారు పథకం




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 18 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం కాల్వ తండా గ్రామవాసి నరేందర్ దేవిక కుమారుడు డా.రాథోడ్ సందీప్ కిభారత వ్యవసాయ పరిశోధనా మండలి న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 13 నుండి 15 వరకు నిర్వహించిన అంతర్జాతీయ వ్యవసాయ పునరుజ్జీవన సదస్సు లో ఐ కార్ – 2025 వ సంవత్సరానికి గాను బంగారు పథకం ను ప్రధానం చేసారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిభీన్ పాటిల్, గుజరాత్ గవర్నర్ శ్రీ ఆచార్య దేవరాజ్ హాజరై స్థిరమైన మరియు పునరుజ్జీవన వ్యవసాయ విధానం భారత వ్యవసాయానికి ఒక కొత్త దృక్పథం అనే అంశం పై దిశనిర్దేశం చేసారు, ఆ తర్వాత వ్యవసాయ విభాగం లో వివిధ రంగాలలో కృషి చేసిన వారికీ భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ కార్) న్యూ ఢిల్లీ మండలి వారు అవార్డు లను ప్రధానం చేసారు, ఆ అవార్డ్స్ లో భాగంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి న్యూ ఢిల్లీ–2025 వ సంవత్సరానికి గాను కల్వతండా వాసి, నరేందర్, దేవిక దంపతుల కుమారుడు డా.రాథోడ్ సందీప్ కి బంగారు పథకం ను ప్రధానం చేసారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ విశ్వ విద్యాలయ సంచాలకులు డా.సి.కే. తింబడియా ఆనంద్, గుజరాత్ ప్రో రవి సక్సనా దూర్గ్, ఛత్తిస్ గాడ్, డా పి.ఎల్.పాటిల్ ధర్వాడ్, కర్ణాటక డా.వి.పి.చోవతీయ జున గాడ్, డా.బీప్లబ్ పాల్ బాలఘాట్ భారత వ్యవసాయ శాఖ కమిషనర్ డా. ప్రవీణ్ కుమార్ సింగ్, భారత ఉద్యన శాఖ కమిషనర్ డా.ప్రభాత్ కుమార్,డా.సంజాయ్ కుమార్ ఐ కార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఉ ద్యన న్యూ ఢిల్లీ, డా.జె.కే. మీనా ఐ కార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వ్యవసాయ న్యూ ఢిల్లీ, డా,సతేందర్ ఆర్యా సీఈవో భారత వ్యవసాయ నైపుణ్య మండలి న్యూ ఢిల్లీ,డా.తార సత్యవతి,డైరెక్టర్ భారతీయ వ్యవసాయ చిరు ధన్యల పరిశోధన సంస్థ, హైదరాబాద్,డా.మహేష్ కుమార్ గతబ్ భారత దేశ ప్రతినిధి అంతర్జాతీయ మొక్కజొన్న మరియు గోదుమలు అభివృద్ధి కేంద్రం డా. శివ కుమార్ అగర్వాల్, రీజినల్ కో–ఆర్డినేటర్,ఐ కార్ ,డా సంజాయ్ కుమార్, కార్యదర్శి భారత జన్యు విజ్ఞాన %డ% వృక్ష శాంశ్లేషణ సంఘం డా. అనీల్ చౌదరి ప్రధాన కార్యదర్శి హిందూస్తాన్ వ్యవసాయ పరిశోదన సంఘం, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు ఆనంద వ్యక్తం చేసారు.

# బొరేగావ్ నూతన సర్పంచ్‌ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ డిసెంబర్ 18(,నిజం న్యూస్, ప్రతినిధి )నేరడిగొండ మండలంలోని బొరేగావ్ సర్పంచ్ గా గెలుపొందిన రాథోడ్ వినేశ్ ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు.ఇందులో నేరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,బోరేగావ్ గ్రామ ప్రజలు వార్డ్ సభ్యులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



# టెట్ ఒత్తిడిలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు



భారతదేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2025 సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఫలితంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది, ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. తమిళనాడు నుంచి 'టెట్' పరీక్ష గురించి వచ్చిన కేసులు, మహారాష్ట్ర నుంచి మైనారిటీ విద్యాసంస్థల నుంచి 'టెట్' గురించి కేసులు విచారించి తీర్పు చెప్పిన సందర్భంలో సుప్రీంకోర్టు నిర్ణయం 'ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు' వేదనగా మారింది. ఈ తీర్పు ప్రకారం జాతీయ విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన 2010 ఏప్రియల్ 1కి ముందు నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో తప్పనిసరిగా అర్హత పొందాలి. సుప్రీంకోర్టు తీర్పులో ప్రమోషన్‌కే కాదు, సర్వీసులో కొనసాగాలన్నా కూడా తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని, అయితే 5 సంవత్సరాలపైన సర్వీస్ ఉన్నవారికి 2 సంవత్సరాల గడువు ఇస్తున్నట్లు, ఈలోగా టెట్ అర్హత సాధించాలని, 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి మినహాయింపు ఇస్తున్నట్లు, ప్రమోషన్ కావాలంటే మాత్రం 5 సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారు కూడా టెట్ పాస్ కావాలని తీర్పులో పేర్కొన్నారు. 5 సంవత్సరాలకు పైగా సర్వీస్ వున్నవారు 2 సంవత్సరాల లోపు టెట్ పాస్ కాకపోతే%ా%సర్వీస్‌లో వున్నవారికి వారి సర్వీస్ ఆధారంగా పెన్షనరీ బెనిఫిట్లు ఇచ్చి ఉద్యోగ విరమణ చేయించాలని పేర్కొన్నారు. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది.అనేక ఉద్యమాలు మరియు ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మోహన్‌జైన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసులలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 21ఎ ను రాజ్యాంగం ప్రాథమిక హక్కులలో చేర్చి, ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు. దీనిని అమలు చేయటానికి తొమ్మిదేళ్ల తరువాత పార్లమెంటులో 2009 జాతీయ విద్యాహక్కు చట్టం చేయగా ఆ చట్టం 2010 ఏప్రియల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఆ చట్టాన్ని విద్యావేత్తలు, విద్యారంగ నిపుణలు, మేధావులు ఆహ్వానించారు. కాని ఆ చట్టంలోని కొన్ని నిబంధనలు ఇబ్బందికరంగా మారాయి. వాటిలో టెట్‌కు సంబంధించిన నిబంధనలు సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారాయి.జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) ప్రకారం ఉపాధ్యాయ నియామకాలలో సాధారణ విద్యార్హతలతో పాటు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత పొందాలని పొందుపరిచారు. దీనికనుగుణంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్.సి.టి.ఇ) 2010 ఆగష్టులో నోటిఫికేషన్ ఇచ్చి 1 నుంచి 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులు టెట్ పేపర్-1 పాస్ కావాలని, 6 నుంచి పైతరగతులు బోధించే ఉపాధ్యాయులు డిగ్రీ, బిఇడితో పాటు టెట్ పేపర్-2 పాస్ కావాలని పేర్కొన్నారు. చట్టంలో మరియు సెక్షన్ 23(2)లో విద్యాహక్కు చట్టానికి ముందు నియమించబడిన ఉపాధ్యాయులు 5 సంవత్సరాలలోపు టెట్ అర్హత పొందాలని ప్రతిపాదించారు. ఆ గడువును 2015లో మరో నాలుగేళ్లు పొడిగించారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2011 ఏప్రియల్ 16న జారీ చేసిన జీవో నెం.51 ద్వారా డి.ఎస్.సి ద్వారా లేదా ఇతర కాంపిటెంట్ అథారిటీ చేత నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. 2010 తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావటం తప్పనిసరి చేశారు. 2012, 2014, 2018, 2025లలో జరిగిన డి.ఎస్.సి ద్వారా నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు.జాతీయ విద్యాహక్కు చట్టం అమలులోకి రావటానికి ముందు నియమించబడిన ఉపాధ్యాయులు కూడా టెట్ ఉత్తీర్ణత కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 25 లక్షల మంది ఉపాధ్యాయులలో తీవ్ర ఆందోళనకు కారణమైనది. రేపో, మాపో ప్రమోషన్లు వచ్చేవారు ఎక్కడ ప్రమోషన్ ఆగిపోతుందోనని ఆందోళన చెందుతున్నారు. తీర్పు వచ్చిన వెంటనే తమిళనాడు, బెంగాల్ వంటి ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో 'రివ్యూ' పిటిషన్లు వేశాయి. జాతీయ స్థాయిలో యు.టి.ఎఫ్ భాగస్వామిగా ఉన్న స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టి.ఎఫ్.ఐ) వంటి సంస్థలు రివ్యూ పిటిషన్లు వేశాయి. ఇప్పటికి సుప్రీంకోర్టులో 27 రివ్యూ పిటిషన్లు దాఖలు అయ్యాయి. దేశవ్యాప్తంగా, మన రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి. యుటిఎఫ్ రాష్ట్రంలో దశలవారీ ఆందోళనలకు పిలుపు ఇచ్చింది. 2026 జనవరి 29వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేయటానికి ప్రణాళికలు రూపొందించాయి. 2025 డిసెంబర్ 10న ఢిల్లీలో ఎనిమిది జాతీయ ఉపాధ్యాయ సంఘాలు సమావేశమై జాతీయ స్థాయి ఉద్యమానికి పిలుపు ఇచ్చాయి.కొంతమంది పార్లమెంటు సభ్యులు ఈ తీర్పుపై ఉపాధ్యాయుల ఆందోళన పట్టించుకోవాలని సభలో, సభ వెలుపల ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి, సుప్రీంకోర్టు తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా జాతీయ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23(2) సవరణ చేయాలని, ఆ మేరకు బిల్లు ప్రతిపాదించాలని దేశవ్యాప్త డిమాండ్ వ్యక్తమౌతున్నది. కేంద్ర ప్రభుత్వం నుంచిగానీ, దేశ విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచిగానీ ఇప్పటి వరకు స్పందన లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ఈ తరుణంలోనే చట్ట సవరణ చేయటం సులభంగా ఉంటుంది.ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు 25 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. గణనీయమైన బోధనా అనుభవాన్ని సంపాదించారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు డి.ఎస్.సి పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికయ్యారు. పాఠశాల విద్యాశాఖ నిర్వహించే అనేక శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేలు తీసుకోవాలంటే కచ్చితంగా ఈవో, జీవో టెస్టులు కూడా క్వాలిఫై అవుతున్నారు. టెట్‌లో సిలబస్‌కు సంబంధించిన అంశాలు సంక్లిష్టమైనవి. ఉపాధ్యాయులు ఇప్పుడు బోధిస్తున్న సబ్జెక్టు నుండి కాక ఇతర సబ్జెక్టుల నుండి ప్రశ్నలు అడుగుతున్నారు. సిలబస్ ఎంత మాత్రం హేతుబద్ధంగా లేదు. ఉదాహరణకు బయాలజీ అసిస్టెంట్‌గా పని చేస్తున్నవారు టెట్ రాస్తే మ్యాథ్స్ సబ్జెక్టు కూడా చదవవలసి ఉంటుంది. టెట్ సిలబస్, ప్రశ్నలు ఉపాధ్యాయల బోధనకు గాని, నైపుణ్యాలు పెంచటానికి గాని ఎంత మాత్రం ఉపయోగపడేవి కావు. అనేక సంవత్సరాల నుండి టెట్ సిలబస్‌ను మార్చి, హేతుబద్ధీకరణ చేయాలనే డిమాండ్లు ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి, లైబ్రరీలు, లాబొరేటరీలు, ఆటస్థలాలు మొదలైన సౌకర్యాలు కల్పించి, విద్యా ప్రమాణాలు పెంచవలసిన అవసరమున్నది.

# కనీస గౌరవమేదీ?



ముప్పరు ఏళ్లకు పైగా ప్రభుత్వ, ప్రైవేటురంగ సంస్థల్లో సేవలందించి, ఉద్యోగ విరమణ అనంతరం కేవలం పింఛను మీదనే ఆధారపడి జీవించే వారి పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా ఉంది. వయసు పెరిగి, ఆరోగ్య భద్రత అవసరాలు పెరిగిన తరుణంలో పాలకులు కనీస ఆసరా అందించని దుస్థితి శోచనీయం. ఏ దేశంలోనైనా సీనియర్ సిటిజన్లు ఎంత ఆరోగ్యంగా, ఎంత ఆనందంగా జీవిస్తే- ఆ దేశం అంత ఉన్నత సమాజంగా రూపుదిద్దుకున్నట్టు భావించవొచ్చు. మన దేశంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో పనిచేసి, రిటైరైన వారు పొందుతున్న కనీస పింఛను వెయ్యి రూపాయలు. ఇంత తక్కువ మొత్తంతో ఏ ఒక్కరైనా నెల రోజుల కనీస అవసరాలు తీర్చుకోగలరా? ఆరోగ్య సంరక్షణ చేసుకోగలరా? ఈ కనీస మొత్తాన్ని కాస్త పెంచమని ఏళ్ల తరబడి పింఛనుదారులు మొర పెట్టుకుంటున్నా- మోడీ సర్కారు కనికరించటం లేదు. ఈ అభ్యర్థన తమ పరిశీలనలో ఉందని నిన్నమొన్నటి దాకా సానుకూల సంకేతాలు ఇచ్చిన ప్రభుత్వం %-% అలాంటి ఆలోచనే లేదని తాజాగా తేల్చి చెప్పేయటం తీవ్రమైన బాధ్యతారాహిత్యం. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కి తగినంత ఆదాయం లేదని, అందువల్ల పెంపు సాధ్యం కాదని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ప్రకటించటం లక్షలాది మంది పింఛనుదారులకు తీవ్ర ఆశాభంగం కలిగించింది. హక్కులను హరించి, కార్పొరేట్లకు దాస్యం చేయించటమే పనిగా పెట్టుకున్న బిజెపి సర్కారు ఇది శ్రమజీవులకు చేసిన మరొక నమ్మక ద్రోహం.ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తేనే సంస్థలు నడుస్తాయి. అభివృద్ధి దారులు పరుచుకుంటాయి. అలా పనిచేసే శ్రమజీవుల మూల వేతనం నుంచి కొంత, యాజమాన్యం వాటా నుంచి కొంత వేరు పరచి, ఉద్యోగుల భవిష్య నిధిలో భద్రపరచటం 1952 నుంచీ అమలులో ఉంది. ఉద్యోగులు అలా దాచిన సొమ్ములో కొంత ఉద్యోగ విరమణ తరువాత ప్రావిడెంటు ఫండ్‌గా పొందుతారు. పెన్షన్ స్కీములో జమ అయిన సొమ్ము నుంచి నెలనెలా పింఛను అందుకుంటారు. నెలనెలా కనీసం ఇద్దరి జీవనానికి భరోసాగా ఉపయోగపడాల్సిన ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రహసనంగా మార్చేసింది. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా కనీస పింఛను ఇవ్వాల్సింది పోయి, వెయ్యి రూపాయల తక్కువ మొత్తంతో పరిహాసం చేస్తోంది. పదకొండేళ్ల క్రితం నిర్ణయించిన పరిమితితోనే ఈ పథకాన్ని కొనసాగిస్తోంది. బిహెచ్‌పివి, పోర్టు, బిహెచ్‌ఇఎల్ వంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థల్లోనూ, వివిధ ప్రైవేటు సంస్థల్లోనూ పనిచేసిన వారందరికీ దాదాపుగా వెయ్యి నుంచి రెండున్నర వేలకు మించకుండానే పింఛను దక్కుతోంది. ప్రస్తుతం ఇపిఎఫ్‌ఒలో 20 కోట్ల మంది చందాదారులు ఉండగా, ఇపిఎస్‌లో 5.40 లక్షల మంది పింఛనుదారులు ఉన్నారు. ఇందులో 47 శాతం మంది వెయ్యి రూపాయల కనీస పింఛనుతోనే కన్నీళ్లు తుడుచుకోవాల్సి వస్తోంది. మొత్తంగా చూసినప్పుడు 85 శాతం మంది పింఛనుదారులకు నెలనెలా అందుతున్న ఆసరా రూ. 2500ల లోపే కావటం దయనీయ స్థితికి దాఖలా.పింఛనుదారుల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండగా, కొంచెం కొంచెం విదుల్చుతున్న ఇపిఎఫ్‌ఒ మాత్రం రూ.25 లక్షల కోట్ల ఖజానాగా వర్థిల్లుతోంది. ఆ మొత్తంలోని అత్యధిక భాగం ప్రభుత్వ రంగ సంస్థల అభ్యున్నతికి ఉపయోగపడుతోంది. పింఛనుదారుల జీవన ప్రమాణాల పట్ల పట్టింపు, కనికరం ప్రదర్శించటం కేంద్ర ప్రభుత్వ కనీస బాధ్యత. ఇప్పుడు చాలా రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సామాజిక పింఛను పథకమే రూ. 3 వేల నుంచి రూ.15 వేల వరకూ ఉంది. అలాంటిది ఏళ్ల తరబడి తమ సొమ్ము జమ చేసుకున్న శ్రమజీవులకు అవసరాలకు తగ్గట్టుగా కనీస పింఛను ఇవ్వటం న్యాయబద్ధమైనది. వణికిస్తున్న చలిగాలుల మధ్య దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఢిల్లీ చేరి బుధవారం నాడు తమ గోడు వినిపించిన పింఛనుదారుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఇకనైనా మానవత్వంతో వ్యవహరించాలి. వారు కోరుతున్నట్టుగా కనీస పింఛనును రూ.9 వేలకు పెంచాలి. ఉచిత వైద్య, ఆరోగ్య సేవలు అందించాలి. గతంలో వలె రైలు ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించాలి. ఇపిఎస్ పెన్షన్‌దారులకు కూడా ఆయా రాష్ట్రాలు అందించే సామాజిక పింఛన్లను వర్తింపచేయాలి. దేశ ప్రగతికి దోహదపడిన నాటి పనిమంతులకు గౌరవప్రదమైన జీవనాన్నివ్వడం పాలకుల కనీస మర్యాదగా గుర్తెరగాలి.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

**- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల కొట్టివేత**

**- అసెంబ్లీలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసిందన్న కేటీఆర్**

**-ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని విమర్శ**

**- కాంగ్రెస్ ఒత్తిడితోనే స్పీకర్ అప్రజాస్వామిక నిర్ణయం తీసుకున్నారని ఆరోపణ**

**- స్పీకర్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న బీఆర్ఎస్**



ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైన, దేశ అత్యున్నత న్యాయస్థానాలపైన ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కేటీఆర్ అన్నారు. కేవలం రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఫొటోలకు ఫోజులిస్తే సరిపోదని ఎద్దేవా చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని గౌరవించడంలో విఫలమైన అసమర్థ నేతగా రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారామని చెబుతున్న ఎమ్మెల్యేలను కాపాడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.కేవలం ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ పార్టీ, ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, త్వరలో పంచాయతీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ భయపడుతోందని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ జాప్యం వెనుక ఉన్న భయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే స్పీకర్ ఫిరాయింపుల పిటిషన్లకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తిని విస్మరించి, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఒత్తిడికి స్పీకర్ తలొగ్గడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడుకోవచ్చని, కానీ వారి నియోజకవర్గాల్లోని ప్రజలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో వారిపై అనర్హత వేటు వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.

# సైన్సు సెంటర్లు ప్రారంభించండి

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవిజ్ఞానం దూసుకుపోతున్నది. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. రాజీవ్‌గాంధీ కాలంలో టెక్నాలజీకి ప్రాముఖ్యత ఇచ్చారు. అయితే మీరు ప్రధాని అయిన తరువాత మతానికి, మందిరాలకు, స్వామీజీలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు. ఇలా చేస్తే మరలా ఆటవిక సమాజంలోకి పోవటం ఖాయం. స్వామీజీలు, సన్యాసులు కుటుంబా లను వదలి సోమరిపోతు జీవితం గడుపుతారు. సమాజానికి వారి వలన భారం తప్ప ఉపయోగం లేదు. మరి మీరేమో సన్యాసుల ఆశ్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆ మధ్య కోయంబత్తూరు దగ్గర వివాదా స్పదుడైన జగ్గి బాబా ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఆ తరవాత మద్రాస్ హైకోర్టు ఆశ్రమ భూమి అక్రమంగా ఆక్రమించిందనీ, తదుపరి నిర్మాణాలను ఆపమని హైకోర్టు చెప్పింది. ఆ తరవాత ఒక గడ్డం బాబా రవిశంకర్ యమునా నది ఒడ్డున 20 లక్షల మందితో జరిపిన జాతరకు కూడా మీరే రిబ్బను కట్ చేసారు. ఆ జాతర వలన యమునా నదిలో జలసంపద, వృక్ష సంపద నాశనమైందని, పర్యావరణ పరిరక్షణ వారు రవి శంకర్‌కు మంద కోట్ల రూపాయల జరిమానా వేసింది. ఇంతవరకు ఆయన ఆ జరిమానా చెల్లించలేదు. చెల్లించనందుకు అరెస్టు చెయ్యలేదు. వేరేవారిని అయితే అరెస్టు చెయ్యకుండా ఉంటారా! మీరు ప్రారంభం చేశారు కనుక అరెస్టు చెయ్యలేదు. చాలాసార్లు సుప్రీంకోర్టు చేత చీవాట్లు తిన్న రాందేవ్ బాబాకు మీ అండదండ లున్నట్లు చాలాసార్లు రుజువైంది. కల్తీమందులు, కల్తీ సరకులు అమ్ముతున్నాడని ఈయన సరుకు లను నేపాల్ ప్రభుత్వం నిషేధించింది. ఈమధ్య నూతన పార్లమెంటు భవనం ప్రారంభ సమయంలో వందమంది బేతాళ మాంత్రికులను పిలిపించి మీరేమో వారికి సాష్టాంగపడ్డారు. నెహ్రూ 1955లో నాగార్జునసాగర్ డ్యామ్ శంకుస్థాపన సమయంలో పూజలు, మంత్రాలూ టెంకాయలూ బ్రాహ్మడు, ముహూర్తం లేకుండా ఒక దీపం వెలిగించి ఆధునిక దేవాలయాన్ని జాతికి అంకితం చేస్తున్నానన్నారు. ఒకానొక సైన్సు కాంగ్రెసు సభలో మీరు వేదకాలంలోనే విమానాలు ఉన్నాయన్న అశాస్త్రీయ ప్రకటన చేశారు. ఈమధ్య ఒక యూనివర్శిటీ స్నాతకోత్సవ సదస్సులో యూపీ గవర్నరు కూడా వేదకాలంలోనే విమానాలున్నాయని మీ ప్రకటనను బలపరచేలా తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారు. అయోధ్యలో రామాల యాన్ని ప్రారంభించారు. దానిపైన ఒక ప్రధానిగా కాషాయ జెండా ఎగరేశారు. మొన్న గోవాలో 77 అడుగుల రాముని విగ్రహాన్ని ఆవిష్కరించారు. మత పరమైన వాటిని సెక్యులర్ దేశంలో ప్రధాని ఎలా చేస్తాడని ప్రజలు అనుకుంటున్నారు. అయితే దేశంలో సైన్సు సెంటర్లు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అవి ఏం చేస్తున్నాయో ఒకసారైనా ఆలోచించారా! నిన్న పార్లమెంటులో వందేమాతరంపై జరిగిన చర్చ లాంటిది సైన్సుసెంటర్లు ఏం చేస్తున్నాయనే దానిపై చర్చ జరిగితే బాగుండేది.

# ఇదేనా మానవ హక్కులను బలోప్రేతం చేయడం అంటే...?

**- కూటమి ప్రభుత్వంలో అధికారులు పని చేసే విధానం**

**- చంద్రన్న రాజ్యంలో టీడీపీ మహిళా కార్యకర్త దయనీయ పరిస్థితి.**

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 13(నిజం చెపుతాం): కూటమి ప్రభుత్వంలో మహిళలకు మారీయు మానవ హక్కుల కు సంరక్షణ లేకుండా పోయిందా..? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో అధికారులు పనిచేసే విధానం ఇదేనా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోనికి వెళితే : విజయవాడ కొత్తపేటకు చెందిన కొఠారి శ్యామలా దేవి (తెలుగు దేశం పార్టీ మహిళా కార్యకర్త), 25.01.2025 న తన ఇంట్లో జరిగిన సంఘటన గురించి విజయవాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వటానికి వెళ్ళగా, తన ఫిర్యాదును స్వీకరించక పోగా తనను కుక్కను తిప్పినట్లు ఏపీ పోలీసులు తిప్పడం జరిగినది. ఇంకా తిరిగి తిరిగి చేసేది యేమి లేక, 25.01.2025 నుండి 14.02.2025 వరకు తాను ఎదుర్కొన్న యధార్ధ సంఘటనలు, అవమానాలను, అన్నీ అధారాలతో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) దృష్టి లో పెట్టడం జరిగింది. తన ఫిర్యాదు ను పరిశీలించి (ఎన్ హెచ్ ఆర్ సి) వారు 17.02.2025 న ఫైలు సంఖ్య : 676/1/39/2025 గా., ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా అధికార దుర్వినియోగం / బంధుప్రీతి కింద పనిచేయడం / పర్సనల్ మరియు ప్రొఫెషనల్ బయాస్ కింద పని చేయడం /మహిళల నమ్రతపై అత్యాచారం / పోలీస్ అపాతీ మరియు స్త్రీని అసభ్యంగా చిత్రీకరించే చట్టం 1988, ల క్రింద కేసు రిజిస్టర్ చేయడం జరిగినది.తదుపరి ఎన్ హెచ్ ఆర్ సి వారు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ 16.02.2025 న ఢిల్లీ ఎన్ హెచ్ ఆర్ సి ఆఫీసు కు స్వయముగా వచ్చి వినికిడి కు హాజరు అవ్వమని నోటీసులు జారి చేసినారు.ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రాతినిధ్యం వహిస్తూ వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు కు పంపించడం జరిగింది. దీంతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ లు దిగి వచ్చి., ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మహిళా బాధ్యురాలికి న్యాయం చేయకపోగా, ఇటు న్యాయ వ్యవస్థను, కుటమి ప్రభుత్వాని., ఎన్ హెచ్ ఆర్ సి ప్రొసీడింగ్స్ ను తప్పు ద్రోవ పట్టించాలనే దుర్బుద్ధి తో, మోసపూరితమైన పారిన్షియల్ , అసంపూర్ణ సమాచారం ను కు పంపడం జరిగింది. దీంతో వారు 14.11.2025 న కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క మహిళా బాధితురాలు పై అధికార దుర్వినియోగం / నిర్లక్ష ధోరాని కి సంజాయిషీ కోరుతూ సమన్లు మరియు నోటీసు జారి చేసినారు. అన్నీ విషయాలు కుటమి ప్రభుత్వానికి తెలిసిన., నిమ్మకు నీరు పట్టనట్లు వ్యవహారించడం గమనార్ధం